ప్రజాశక్తి

శనివారం 3 ఫిబ్రవరి 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

సిఎం జగన్‌తో భేటీ అయిన ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, కుందురు నాగార్జునరెడ్డి

అటూఇటూ బదిలీ..

- గిద్దలూరుకు నాగార్జునరెడ్డి..
- మార్కాపురంలో అన్నా రాంబాబు
- సిఎంతో జిల్లానేతల భేటీలోనే ఖరారు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

పశ్చిమాన రెండు స్థానాలకు అభ్యర్థులను వైసిపి అధిష్టానం ప్రకటించింది. మార్కాపురం, గిద్దలూరు సిట్టింగ్ ఎమ్మెల్యేలను అటూఇటూ బదిలీ చేశారు. సిఎం జగన్‌తో జిల్లా నేతలు శుక్రవారం నాడు భేటీ అయ్యారు. పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ చెవిరెడ్డి బాస్కరరెడ్డి నేతృత్వంలో ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, నాగార్జునరెడ్డిలతో పాటు సీనియర్ నాయకులు చేగిరెడ్డి లింగారెడ్డి సిఎం జగన్‌తో భేటీ అయ్యారు. పశ్చిమాన రెండు సీట్లు ఖరారు చేశారు. ఇద్దరితో మాట్లాడాక వీరిద్దరూ స్థానాల మార్పులకు అంగీకరించారు. మీ ఆదేశాలను తప్పకుండా పాటిస్తామని ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. రాత్రి విడుదల చేసిన జాబితాలో వీరి పేర్లు వచ్చాయి. మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డిని గిద్దలూరుకు, అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న అన్నా రాంబాబును మార్కాపురం నియోజకవర్గానికి అభ్యర్థులుగా నియమించారు. ఇక ఒంగోలు పార్లమెంటుపై నాన్చుడు ధోరణి కొనసాగుతోంది. చెవిరెడ్డి భాస్కరరెడ్డి పేరు ఖరారైనట్లు నేతలు చెబుతున్నారు. ఆయితే ఆయన పేరు తాజాగా విడుదల చేసిన జాబితాలో రాలేదు. మాజీ మంత్రి బాలినేని ఈ విషయంలో విభేదించి జిల్లాకు దూరంగా ఉన్నారు. ఆయన హైదరాబాద్‌లో ఉన్నందున ఒంగోలు ఎంపీ అభ్యర్థిపై నిర్ణయం కొద్ది రోజులు వాయిదా వేసినట్లు తెలుస్తోంది.

ఆర్థిక వనరులే లక్ష్యమా.?

- ఏం చేస్తారో చూద్దాం..
- తనను కలిసిన అనుచరులతో 'బాలినేని'
- మాజీ మంత్రికి తెలియకుండా జరిగిన బదిలీలపై చర్చ
- జిల్లా అవతరణ వేడుకలకు బాలినేని గ్రూపు దూరం
- నగరంలో వివాదంగా మారిన చెవిరెడ్డి ఫ్లెక్సీల చించివేత

చెవిరెడ్డి ఫ్లెక్సీ చించేసిన దృశ్యం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

జిల్లాలో రాజకీయ వ్యవహారాలతో పాటు ఆర్థిక వనరులపై పెత్తనాన్ని భవిష్యత్‌లో 'చిత్తూరు జిల్లా' లాబీయింగు చేతిలో పెట్టేందుకు అధిష్టానం పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు జిల్లా వైసిపి నేతల్లో ఇదే హాట్‌టాపిక్‌గా మారింది. బాలినేని వద్దూవద్దంటున్నా వినకుండా చెవిరెడ్డిని కోఆర్డినేటర్‌గా నియమించడం వెనుక ఉద్దేశ్యం ఇదేనంటున్నారు. అన్నీ చకచకా సాగిపోతున్నాయి. జిల్లా పగ్గాలు ఆయనకు అప్పగించడం.. వెనువెంటనే ఎస్పీగా ఆయన అనుచరుడిగా ఉన్న అధికారిని తెచ్చుకోవడం గంటల్లోనే జరిగిపోయాయి. బాలినేని అభ్యంతరాలను ఏమాత్రం పట్టించుకోలేదు. తీవ్ర మనస్తాపంతో ఆయన హైదరాబాద్‌లోనే ఉండిపోయారు. ఇక్కడ పార్టీలో నాయకత్వ సంక్షోభం తారాస్థాయికి చేరుతోంది. ఇప్పటివరకూ జరిగిన పరిణామాలను చూస్తే ఇద్దరు కీలక నేతలైన బాలినేని, మాగుంటను పక్కనబెట్టడమేనంటున్నారు. పోటీ చేసే అభ్యర్థులు కూడా గందరగోళంలోనే ఉన్నారు. ఏం జరుగుతోందన్న ఉత్కంఠలోనే నేతలున్నారు.

తన అభీష్టానికి విరుద్ధంగా ఏం చేస్తారో.. ఎందాకా వెళతారో వేచిచూద్దామని మాజీ మంత్రి బాలినేని తనను కలిసిన అనుచరులతో వ్యాఖ్యానిస్తున్నారు. చెవిరెడ్డిని కోఆర్డినేటర్‌గా పెట్టడంపై తీవ్రంగా వ్యతిరేకించిన ఆయన అధిష్టానంపై ఆగ్రహంతో రెండ్రోజుల క్రితం హైదరాబాద్ వెళ్లిపోయారు. ఆయన అక్కడే ఉన్నారు. ఫోన్లకు అందుబాటులో లేరు. దీంతో చాలామంది జిల్లా నుంచి వెళ్లి కలుస్తున్నారు. వారితోనూ చూద్దాం చేద్దామనే మాటలు తప్ప ఏమీ మాట్లాడటం లేదు. అధిష్టానం తీరుపై తీవ్ర మనస్తాపంలో ఉన్నారు. నిరాసక్తతలోకి వెళ్లిపోయారు. జరుగుతున్న పరిణామాలపై వేచిచూద్దామనే భావనలో ఉన్నారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యాక ఏం చేయాలనే దానిపై నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నారు. ఇప్పటికే అనేక పరిణామాలు ఆయనకు సంబంధం లేకుండానే జరిగిపోయాయి. చెవిరెడ్డిని వద్దంటే వద్దంటున్నా అధిష్టానం కోఆర్డినేటర్‌గా పెట్టింది. తిరుపతి జిల్లా నుంచి ఎస్పీని కూడా వేశారు. ఇతన్ని కూడా చెవిరెడ్డి తెచ్చుకున్నారనే ప్రచారం సాగుతోంది. ఎస్పీగా పరమేశ్వరరెడ్డిని నియమించే సమాచారం బాలినేనికి కూడా ముందుగా ఇచ్చినట్లు తెలిసింది. అయితే తిరుపతి జిల్లాలో పనిచేస్తున్నట్లు బాలినేనికి తెలియదంటున్నారు. ముందే తెలిస్తే అభ్యంతరం చెప్పేవారని బాలినేని సన్నిహితులు అంటున్నారు. ముందుగా ఒక మాట చెప్పి అంతా గందరగోళంలో ఉన్నప్పుడు పోస్టింగును హడావిడిగా వేసేశారు. డీఎస్పీని కూడా మార్చేశారు. బదిలీలపై బాలినేని పూర్తిగా దృష్టి సారించిన పరిస్థితి ▶ 2లో

తుపానుకు నష్టపోయిన రైతులకు పరిహారమేదీ?

- నెరవేరని ముఖ్యమంత్రి హామీ
- పరిహారం కోసం రైతుల ఎదురుచూపులు

తుపానుకు నీట మునిగిన వరి పంట (ఫైల్)

ప్రజాశక్తి-భట్టిప్రోలు

డిసెంబర్‌లో సంభవించిన తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు వరి పంట పూర్తిగా నేలవాలింది. రైతులు తీవ్రంగా నష్టపోయారు. వేలాది ఎకరాల్లో దెబ్బతిన్న పంటకు జనవరిలో సంక్రాంతి పండుగ నాటికి నష్టపరిహారం అందజేస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రకటించినప్పటికీ ఆ హామీ నెరవేరలేదు. దీంతో రైతులు ఎప్పుడు నష్టపరిహారం అందుతుందా? అని ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా భట్టిప్రోలు, కొల్లూరు మండలాలల్లో లంక గ్రామాల్లో రైతులు సాగుచేసిన అరటి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. అరటి గెల చేతికిందే సమయంలో చెట్లు విరిగిపోయి వందలాది ఎకరాలలో రైతులు నష్టాన్ని చూశారు. అదే రీతిలో మండలంలో మాగాణి భూముల్లో సాగు చేసిన వరి పంట భారీ వర్షాలకు నీటమునిగి రోజుల తరబడి నీటిలోనే ఉంది. గింజ మొలకెత్తడమే కాక రంగు మారిపోయి రైతులు నానా అవస్థలు పడ్డారు. రబీలో అప్పులు చేసి మరీ మినుము, మొక్కజొన్న, పెసర వంటి పంటలు సాగు చేశామని, నష్టపరిహారం ఇస్తే రబీ సాగుకైనా ఉపయోగపడతాయని భావించినప్పటికీ నిరాశ ఎదురైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వాణిజ్య పంటల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం

కృష్ణానదీ పరివాహక లంక గ్రామాల్లో రైతులు వాణిజ్య పంటలు సాగు చేస్తుంటారు. ప్రతి ఏటా ఏదోరూపంలో రైతులు నష్టపోతూనే ఉన్నారు. గత నాలుగేళ్లుగా వరదలు, విపత్తులతో దెబ్బతింటున్న రైతులకు ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం అందించిన దాఖలాలు లేవని వాపోతున్నారు. వాణిజ్య పంటలు సాగు చేసే లంక గ్రామాల రైతుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందన్నారు. నష్టం జరిగిన సమయంలో అంచనాలు వేసి నమోదు చేయడం తప్ప పరిహారం మాత్రం అందటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ స్పందించి ఇప్పటికైనా దెబ్బతిన్న పంటలను నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని కోరుతున్నారు.

దెబ్బతిన్న అరటి తోట (ఫైల్)

ప్రజాసమస్యలపై పోరాడుతున్న

సిపిఎంకు విరాళాలివ్వండి..

పార్టీ జిల్లా కార్యదర్శి గంగయ్య

ప్రజాశక్తి-బల్లికురవ

నిత్యం ప్రజాసమస్యలపై పోరాడుతూ కార్మిక, కర్షక, వ్యవసాయ కూలీలకు అండగా నిలుస్తున్న సిపిఎంకి విరాళాలు ఇచ్చి పార్టీకి ఆర్థిక చేయూతను అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య విజ్ఞప్తి చేశారు. బల్లికురవ మండలంలోని కూకట్‌పల్లిలో శుక్రవారం సిపిఎం నాయకులు విరాళాలు సేకరించారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ విరాళాల సేకరణ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య, మండల నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు, రమణయ్య, అంజయ్య, శ్రీను పాల్గొన్నారు.

సిపిఎంకు విరాళం ఇస్తున్న మహిళ

ప్రకాశం పంతులు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్

జిల్లా అభివృద్ధిలో యువత భాగస్వాములవ్వాలి

▲ 8లో

ఆర్థిక వనరులే లక్ష్యమా.?

(మొదటిపేజీ తరువాయి)

కూడా లేదు. అధిష్టానం ముందుకు తెచ్చిన వ్యవహారాలపైనే ఆయన ఉన్నారు. ఈ లోపే చేయాల్సినవన్నీ చేశారంటున్నారు. జిల్లాలో ఇద్దరు వైసిపి ఉద్దండులను పక్కనబెట్టేశారని స్పష్టమవుతోంది. మాజీ మంత్రి బాలినేనితో పాటు ఎంపీ మాగుంటను దూరంగా పెట్టారు. మాగుంటకు టిక్కెట్టే ఇవ్వడం లేదని చెప్పగా బాలినేనిని కేవలం ఒంగోలు నియోజకవర్గానికే పరిమితం చేయాలనే వ్యూహంలో ఉన్నారు. ఆయన పాత్ర బాగా తగ్గించాలనే యోచనలోనే ఉన్నారు. అంతా సిఎం జగన్ కోటరీలోకే వెళ్లేలా వ్యవహారాలు నడుస్తున్నాయి. చిత్తూరు జిల్లా లాబీయింగు చేతిలోకి జిల్లా పార్టీ, ఇతర వ్యవహారాలు అన్నీ వెళ తున్నట్లుగా చర్చ సాగుతోంది. రామాయపట్నం పోర్టు మొదలు జిల్లాలో క్వారీలు, ఎగుమతులు అన్నీ వీరి కనుసన్నల్లో ఉండేలా వ్యూహం నడుపుతున్నారని పార్టీ నేతల్లో చర్చ సాగుతోంది. ఆర్థిక వనరులపైనే కేంద్రీకరణలో భాగంగానే ఇదంతా జరుగుతోందని సమాచారం. చిత్తూరు జిల్లాకు చెందిన ఈ లాబీ ఇప్పటివరకూ అక్కడ ఎర్రచందనాన్ని వనరుగా చేసుకొని రూ.కోట్లు కూడబెట్టారనే చర్చ ఉంది. ఇప్పుడు ఇదే లాబీయింగు ఇక్కడ గ్రానైట్‌తో పాటు రామాయపట్నం పోర్టు కేంద్రంగా సాగే వ్యాపారాలు, ఎగుమతులను గుప్పెట్లో పెట్టుకునేందుకు పావులు కదుపుతోందన్న చర్చ వైసిపిలోనే సాగుతోంది. వీటిపై పూర్తి పెత్తనం ఇక్కడ నేతలకు లేకుండా చేయడమే ఉద్దేశంగా కనిపిస్తోంది. ఇక్కడ సంపదపై పార్టీ కూడా ఎన్నికల్లో ఆర్థిక వనరుగా భావించడమే ఎత్తుగడగా ఉందని సమాచారం. ఇంతటి పక్కావ్యూహంతోనే జిల్లాలో ఇద్దరు కీలక నేతలను డమ్మీలను చేశారు. పొమ్మనకుండా పొగపెడుతున్నారనే ప్రచారం ఉంది. అధిష్టానంపై బాలినేని అనుచరులు కూడా తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. ఇద్దరినీ పక్కనబెట్టి ఏంచేస్తారో చూద్దామనే పట్టుదలతోనే ఉన్నారు. బాలినేనికి అండగా పలు నియోజకవర్గాల నుంచి నేతలు వెళ్లి కలుస్తున్నారు. ఇక జిల్లాలోనూ ఇదే అనిశ్చితి కొనసాగుతోంది. ఇద్దరు మంత్రులూ ఈ పరిణామాలపై మౌనంగానే ఉన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా అవతరణ వేడుకలకు బాలినేని వర్గం దూరంగా ఉంది. ఎవరూ పాల్గొనలేదు. మంత్రి నాగార్జున, పార్టీ అధ్యక్షుడు జంకెతో పాటు కొద్ది మంది పాల్గొన్నారు. మరో వైపు వైపి రోడ్డులో చెవిరెడ్డి పోటోలతో వేసిన ఫ్లెక్సీలను చించేశారు. ఇది కూడా వివాదంగా మారింది. అంటే చెవిరెడ్డికి ఆరంభంలోనే నిరసనలు ఎదురయ్యాయి. ఎవరు చేశారనే దానిపై చర్చ సాగుతోంది. ఏదేమైనా జిల్లాలో వైసిపిలో సంక్షోభం రోజురోజుకూ ముదురుతోంది.

అధికారులతో సమీక్ష

ప్రజాశక్తి-దర్శి

దర్శి నియోజకవర్గ పరిధిలోని వివిధ సమస్యలపై జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసీపీ ఇన్‌ఛార్జి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో శనివారం సమీక్ష జరుగుతుంది. నియోజకవర్గ పరిధిలోని పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్, ఆర్అండ్‌బి, విద్యుత్ శాఖ పరిధిలోని గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవడానికి ఇది ఒక వేదిక అని, అందరూ రావాలని వారు కోరారు.

పోలీస్‌స్టేషన్ సందర్శన

ప్రజాశక్తి-పిసిపల్లి

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ దాసరి వెంకటేశ్వరరావు హెచ్చరించారు. గురువారం కనిగిరి సిఐగా బాధ్యతలు చేపట్టిన దాసరి వెంకటేశ్వరరావు శుక్రవారం సాయంత్రం పిసి పల్లి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా బస్టాండు సెంటర్‌లో ఉన్న ప్రజలతో కలిసి మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడవద్దని అన్నారు. కోడిపందేలు, జూదం, అక్రమ మద్యం విక్రయాలు చేయవద్దన్నారు. ఆయన వెంట పిసిపల్లి పోలీస్ స్టేషన్ రైటర్ బి రవికుమార్, నేరేడుపల్లి మాజీ సర్పంచి చాగంరెడ్డి మాలకొండారెడ్డి తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-సిఎస్‌పురం

33 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో ఎల్లవేళలా విద్యార్థుల అభివృద్ధి కోసం పాటుపడిన గొప్ప ఉపాధ్యాయుడు పాపేసం పంతులు అని, ఆయన ఉపాధ్యాయులందరికీ ఆదర్శప్రాయుడని మార్కాపురం డిప్యూటీ విద్యాశాఖ అధికారి ఏ చంద్రమౌళీశ్వర్ అన్నారు. అరివేముల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పాపేసం పంతులు ఉద్యోగ విరమణ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ పంతులు ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో అణకువగా, సమయస్ఫూర్తితో పని చేశారని కొనియాడారు. పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు జి సుప్రజ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంతులు అతితక్కువ కాలంలో అరివేముల పాఠశాలలో చక్కగా పనిచేశారని కొనియాడారు. సిఎస్ పురం ఎంఇఒ జె ప్రసాద్‌రావు మాట్లాడుతూ పంతులు విద్యార్థుల పట్ల చాలా అభిమానంగా ఉండేవారని, పాఠశాల భౌతిక వనరులు సమకూర్చటంలో తమ సాయి శక్తుల కృషి చేశారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ పురం-2 ఎంఇఒ రాజాల కొండారెడ్డి, పొన్నలూరు ఎంఇఒ తన్నీరు హరిబాబు, గ్రామ సర్పంచి రాధారుక్మిణమ్మ, ప్రధానోపాధ్యాయులు షేక్ ఖాదర్, నిషాబేగం, హైమావతి, ఆర్ హనుమంతరావు, పద్మావతి, పాఠశాల ఉపాధ్యాయులు ఇండ్ల ప్రసాద్, ఎన్ వెంకటనారాయణ, ఎస్ భారతి, అనిల్‌కుమార్, వినీల, జి శ్రీహరి,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తండ్రి తాగొచ్చి.. వేధిస్తున్నాడని..

- మద్యం దుకాణంపై పెట్రోల్ బాటిల్‌తో దాడి
- కంప్యూటర్ మానిటర్, కీబోర్డు దగ్ధం

దగ్ధమైన మద్యం దుకాణం

ప్రజాశక్తి-కురిచేడు

తండ్రి నిత్యం తాగి వచ్చి.. కుటుంబాన్ని వేధిస్తున్నాడని ఓ యువకుడు మద్యం దుకాణంపైకి పెట్రోల్ బాటిల్‌కు నిప్పంటించి విసిరేసిన ఘటన ప్రకాశం జిల్లా, దర్శిలో శుక్రవారం చోటుచేసుకుంది. ముండ్లమూరు మండలం, ఉల్లగల్లు గ్రామానికి చెందిన మోతుకూరి వంశీకృష్ణ తండ్రి సుబ్బారావు రోజూ దర్శిలోని ఆర్.టి.సి బస్టాండ్ పక్కన ఉన్న మద్యం షాపులో మద్యం కొని.. తాగొచ్చి.. కుటుంబాన్ని వేధిస్తున్నాడు. తండ్రి వేధింపులు భరించలేని వంశీకృష్ణ ఆయనకు మద్యం అమ్ముతున్న దర్శిలో మద్యంషాపుపైకి శుక్రవారం పెట్రోల్ నింపిన బాటిల్‌కు నిప్పంటించి.. విసిరేశాడు. దీంతో షాపులోని కీబోర్డు, మానిటర్ దగ్ధమయ్యాయి. అక్కడి సిబ్బంది వెంటనే మంటలను ఆర్పివేశారు. గుర్తుతెలియని వ్యక్తి దాడి కారణంగా రూ.వెయ్యి నష్టం వాటిల్లిందని, సూపర్‌వైజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని దర్శి ఎస్‌ఐ శ్రీమన్నారాయణ తెలిపారు. త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామన్నారు.

15వ వార్డులో మున్సిపల్ ఛైర్మన్ పర్యటన

ప్రజాశక్తి-కనిగిరి

పారిశుధ్యంపై అలసత్వం వహిస్తే ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం సమస్య పరిష్కారంలో భాగంగా 15వ వార్డు ప్రజల ఫిర్యాదు మేరకు ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వార్డులో పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వార్డులో మురుగుతో దుర్వాసన వస్తోందని ప్రజలు తెలుపగా వెంటనే మున్సిపల్ కార్మికులను పిలిపించి అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను పరిశుభ్రం చేయించినట్లు తెలిపారు. సచివాలయం సిబ్బంది ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను తెలుసుకొని వెంటనే స్పందించి వారి సమస్యలను పరిష్కరించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మంచి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాణిక్యరావు సచివాలయం శానిటరీ సెక్రటరీ సులోచన వైసీపీ నాయకులు పెద్దన్న, మన్సూర్, సచివాలయం సిబ్బంది, మున్సిపల్ కార్మికులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై బైకు ర్యాలీ

ప్రజాశక్తి-దర్శి

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం సందర్భంగా స్థానిక రవాణా శాఖ కార్యాలయం వద్ద రహదారి భద్రత మనందరి బాధ్యత అనే కార్యక్రమంలో భాగంగా మోటారు సైకిల్ ర్యాలీని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ ప్రారంభించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత గురించి ఆయన మాట్లాడుతూ మోటారు సైకిల్ తోలేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడరాదన్నారు. ట్రాఫిక్ నిబంధనల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వాహనచోదకులు తదితరులు పాల్గొన్నారు.

పొదిలి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పొదిలి

అద్వైత్ స్కిల్ హబ్ ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహించిన టెస్ట్ మాస్టర్ కాంపిటీషన్ (ఆంగ్ల ప్రసంగికుడు)లో రాష్ట్ర స్థాయిలో నిర్మల కాన్వెంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ పాఠశాల విద్యార్థినులు జెన్నీఫర్, సుదీప్తిలు ప్రథమ స్థాయిలో నిలిచారు. ఈ కార్యక్రమంలో అద్వైత్ స్కిల్ హబ్ ఎండి అజకుమార్, హెచ్‌ఆర్ భూక్యా వెంకటేష్ నాయక్, జీవన్ కుమార్, నిర్మల కాన్వెంట్ కరెస్పాండెంట్ సిస్టర్ రూబీ, హెడ్‌మిస్ట్రెస్ సిస్టర్ రాణి విద్యార్థులను, రీజినల్ మేనేజర్ దేవపాల్, స్పోకెన్ ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు సంతోషిలత, విద్యార్థినులను అభినందించారు.

పశుపోషణపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి-దర్శి

పశుపోషణపై రైతులు అవగాహన కలిగి ఉండాలని స్థానిక కేవీకే శాస్త్రవేత్త లీలాకృష్ణ అన్నారు. శుక్రవారం దళిత బహుజన రిసోర్సు సెంటర్ ఆధ్వర్యంలో తాళ్లూరు మండలం దారంవారిపాలెం రైతు భరోసా కేంద్రంలో పశుపోషణపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పశుగ్రాసంపై మెలకువలు, పోషణ వివరించారు. రైతులు యాజమాన్య పద్ధతులను అవలంబించాలని, పశుపోషణలో మెలకువలు తెలుసుకొని మేలైన జాతి పశువులను మేపి పాల ఉత్పత్తిని పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయకులు ఎం రాజేష్, గ్రామ సర్పంచ్ మారం వెంకటేశ్వర్‌రెడ్డి, దళిత బహుజన రిసోర్సు పర్సన్ సెంటర్ కోఆర్డినేటర్ జి వెంకటరావు, రైతులు పాల్గొన్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

నాకు చెందిన నేను గతంలో విక్రయం పొందిన దస్తావేజు నెంబరు 1579/2006 (ది.25-3-2006) కు చెందిన డాక్యుమెంట్ ను నేను 24-1-2024 న ఫోటో స్టాట్ తీసుకొని వచ్చే దారిలో పోయినట్లు,నా కిల్లి కొట్టు దగ్గరకు వచ్చి చూసుకుంటే కనిపించలేదు. కనుక నాయందు దయయుంచి ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియపరచవలసినదిగా ప్రార్థన.

గుంటి రమాదేవి
W/o సాంబశివరావు (లేటు)
నల్ల గాంధీ విగ్రహం వద్ద, చీరాల.
సెల్ : 7207118629

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

బాపట్ల జిల్లా, మార్టూరు మండలం వలపర్ల గ్రామానికి చెందిన ఉప్పాల సురేష్‌బాబు తండ్రి సుబ్బారావుకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి. డాక్యుమెంట్ నెంబర్ 2025/1991 మార్టూరు సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం లో రిజిస్టర్ జరిగింది. 28/1/24 వలపర్ల గ్రామం నుండి మార్టూరు నకు ఆటో లో వస్తుండగా డాక్యుమెంట్ గల బ్యాగ్ పోయినది. కావున బ్యాగ్ దొరికినవారు దిగువ తెలిపిన చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
ఉప్పాల సురేష్ బాబు
తండ్రి సుబ్బారావు,వలపర్ల గ్రామము,
మార్టూరు (మం), బాపట్ల జిల్లా
సెల్ : 9642869939

సర్టిఫికేట్లు పోయినవి

నా పేరు పగిడి అజయ్‌కుమార్‌రెడ్డి తండ్రి అల్లురెడ్డి. జల్లివారిపుల్లచెరువు గ్రామం, రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా నేను గుంటూరులో డిగ్రీ చదువుకుంటున్నాను. నా మూడవ డిగ్రీ సెమిస్టర్ పరీక్షకు వెళుతుండగా 27-11-2023 వ తేదీన గిద్దలూరు నుండి గుంటూరు ట్రైన్‌లో నా బ్యాగు పోయింది. బ్యాగులో పదవ తరగతి మార్కుల లిస్ట్, ఇంటర్ మార్కుల లిస్ట్ బ్యాగ్లో ఉండి పోయినవి. నా బ్యాగు దొరికిన వారు నా పదవ తరగతి మార్కుల లిస్ట్, ఇంటర్ మార్కుల లిస్ట్‌ను క్రింది ఫోన్ నెం: 9392730747కు సమాచారం ఇవ్వగలరు.

పగిడి అజయ్‌కుమార్‌రెడ్డి
జెల్లివారిపుల్లచెరువు గ్రామం
రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.
ఫోన్ నెం.9392730747

ఒంగోలు నగరపాలక సంస్థ, ఒంగోలు

'ఇ' ప్రొక్యూర్ మెంట్ టెండర్ నోటీస్ నెం.
1361/2023-24 నుండి 1365/2023-24 వరకు, తేది 02-02-2024.

1. మొత్తం పనుల సంఖ్య	:	5
2. మొత్తం పనుల అంచనా విలువ	:	రూ 176.70 లక్షలు
3.'ఇ' ప్రొక్యూర్ మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు ప్రారంభ తేది	:	03-02-2024 సాయంత్రం 4 గం.నుండి.
4.'ఇ' ప్రొక్యూర్ మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు చివరి తేది	:	12-02-2024 సాయంత్రం 4 గం.ల వరకు.
5.'ఇ' ప్రొక్యూర్ మెంట్ మార్కెట్ ప్లేసులో ఆన్ లైన్ ద్వారా బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేదీ మరియు సమయము	:	12-02-2024 సాయంత్రం 4-15 గం.ల వరకు.
6. టెక్నికల్ బిడ్ తెరుచుటకు నిర్ణయించిన తేది మరియు సమయము	:	12-02-2024 సాయంత్రం 4-30 గం.లకు
7. ప్రైస్ బిడ్ తెరుచుటకు నిర్ణయించిన తేది మరియు సమయము	:	12-02-2024 సాయంత్రం 4-45 గం.లకు.

ఇతర వివరములకు సంప్రదించవలసిన చిరునామా.
www.apeprocurement.gov.in
వివరములకు : 98499 06599

సం// కమీషనర్
ఒంగోలు నగరపాలక సంస్థ.

జగనన్న కాలనీలకు మహర్దశ

- ఇంటింటికీ కుళాయి కనెక్షన్ కోసం రూ. 7.66 కోట్లు మంజూరు
- త్వరలో ప్రారంభం కానున్న పనులు

ప్రజాశక్తి-మార్కాపురం

ఎన్నికల వేళ జగనన్న కాలనీలకు మహర్దశ పడుతుతోంది. మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలోని గూడు లేని పేదలను ఏడువేల మందికి పైగా ప్రభుత్వం గుర్తించింది. మార్కాపురం పట్టణంలోని నాగులవరం రోడ్డులో కొందరికి, మరి కొందరికి మార్కాపురం మండలంలోని ఇడుపూరు ఇలాఖాలో స్థలాలు ఎంపిక చేశారు. ఆయా ప్రాంతాల్లో పక్కా గృహాలు నిర్మాణంలో ఉన్నాయి. కొన్ని గృహాలు ఈ పాటికే పూర్తయ్యాయి.

జగనన్న కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. కాలనీల్లో లబ్ధిదారులకు స్థలాలు కేటాయించిన సమయంలో విద్యుత్, నీటి వసతి కల్పించారు. గృహాలు నిర్మించేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో లబ్ధిదారులు నిర్మాణంపై ఆసక్తి చూపారు. కొన్ని గృహాలు పూర్తి కావడంతో తాగునీటి అవసరాలను గుర్తించారు. మార్కాపురం మున్సిపాలిటీలోని లబ్ధిదారులకు కేటాయించిన జగనన్న కాలనీల్లోని గృహాలకు తాగునీటి సరఫరా కోసం ఇంటింటి కుళాయి కనెక్షన్ ఇవ్వనున్నారు. అందుకోసం అమృత్-2 పథకం క్రింది రూ. 7.66 కోట్లు మంజూరు చేశారు. ఈ పనులకు టెండరు ప్రక్రియ పూర్తయింది. ఈ పనులకు విజయవాడకు చెందిన మెసర్స్ శీలం గ్రూప్ దక్కించుకుంది. ఎన్నికల కోడ్‌కు ముందే ఈ పనులు ప్రారంభం కానున్నాయి. నాగులవరం రోడ్డులోని జగనన్న కాలనీ, ఇడుపూరు పరిధిలోని జగనన్న కాలనీ-1, జగనన్న కాలనీ-2, ఇందిరమ్మ కాలనీలో కూడా ఇంటింటి కుళాయి పనులు ఈ నిధులతో చేపట్టనున్నారు. ఆయా కాలనీల్లో భూగర్భంలో పెద్దపెద్ద సంప్‌లు ఏర్పాటు చేసిన తరువాత మోటార్ల సాయంతో ఇంటింటికీ కుళాయి ద్వారా నీటి సరఫరా చేపట్టనున్నారు.

జగనన్న కాలనీ

క్షతగాత్రులను పరామర్శిస్తున్న మంత్రి నాగార్జున

క్షతగాత్రులకు మంత్రి పరామర్శ

ప్రజాశక్తి- మద్దిపాడు

మండల పరిధిలోని రాచవారిపాలెం వద్ద గురువారం పచ్చాకు లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా కొట్టిన ఘటనలో ఓ మహిళ మృతిచెందింది. మరో ముగ్గురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులు ఒంగోలు రిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం గురించి తెలుసుకున్న మంత్రి, వైసిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి మేరుగ నాగార్జున శుక్రవారం రిమ్స్ హాస్పిటల్ వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. వారి యోగక్షేమాలు, ప్రమాదానికి గల కారణాల గూర్చి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. మంత్రి వెంట వైసిపి మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, ఎంపిపి వాకా అరుణ కోటిరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

'వెలిగొండ' విషయంలో ప్రభుత్వం హామీ ఇవ్వాలి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. స్థానిక సిపిఎం కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి మాట్లాడారు. 2023 అక్టోబర్‌లోపు వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని రాష్ట్ర శాసనసభలో ప్రకటించిన ముఖ్యమంత్రి జగన్ హామీ ఏమైనదో ప్రజలకు సమాధానం చెప్పాలనారు. ప్రాజెక్టును నిర్మిస్తున్న మెగా కంపెనీ ఇటీవల నిర్మాణం పూర్తయిందని ప్రకటించినట్లు తెలిపారు. అయితే నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీ చెల్లించలేదన్నారు. రెండు టన్నెళ్ళకు రివిటింగ్ ఇంకా పూర్తి కాలేదన్నారు. రెండు టన్నెళ్లకు మధ్యలో ఉన్న గండ్లు పూడ్చలేదన్నారు. హెడ్ రెగ్యులేటరీ వద్ద కొరవ పనులు ఉన్నాయన్నారు. ఫీడర్ కెనాల్, బ్రిడ్జి పనులు ఇంకా ఉన్నాయన్నారు. ఈ పనులన్నింటినీ ఎప్పటిలోగా పూర్తి చేస్తారో చెప్పడం లేదు. ఈనెల 10లోపు ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామని పశ్చిమ ప్రాంత ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పనులను పూర్తి చేయకుండా మొత్తం ప్రాజెక్టు అయిపోయిందనే భావన కలిగించడం ప్రజలను మభ్యపెట్టడమేనన్నారు. గత నెల 31న నిర్వహించిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో కూడా ప్రారంభ ప్రకటన రాలేదని తెలిపారు. పశ్చిమ ప్రాంత ఎమ్మెల్యేతు ముఖ్యమంత్రిని కలిసి ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లోనైనా ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావడానికి, నిర్వాసితులకు పునరావాసం చెల్లించడానికి సరిపడా నిధులు కేటాయించమని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయడానికి అవసరమైన రూట్ మ్యాప్‌ను ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా పోరాటం చేస్తామని ప్రకటిస్తామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డి.సోమయ్య, మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య, నాయకులు పి. రూబేన్ తదితరులు పాల్గొన్నారు.

పంటలు ఎండి.. దిగుబడి తగ్గి..

- మినుము, ఉలవ పంటల నల్లి తెలుగు
- వర్షాభావంతో ఎండిన పైర్లు
- పశువులకు వదిలేసిన రైతులు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ఈ ఏడాది మండలంలో మినుము, ఉలవ పంటలు సాగు చేసిన రైతులు నష్టాల్లో కూరుకు పోయారు. దోర్నాల, తిమ్మాపురం, హసనాబాద్, జమ్మిదోర్నాల, బొమ్మలాపురం, చిన్నగుడిపాడు, యడవల్లి గ్రామాల్లో ఈ ఏడాది 1,500 ఎకరాల్లో మినుము, 700 ఎకరాల్లో ఉలవ పంట సాగు చేశారు. బోర్లలో వస్తున్న అరకొర నీటితో పంటలను కంటికి రెప్పలా కాపాడుకున్నారు. వర్షాలు ముఖం చాటేయచడంతో పాటు బోర్లలో నీటి మట్టం పడిపోవడంతో పంటలకు శాపంగా మారింది. దీనికి తోడు నల్లి తెగులు సోకింది. ఎన్ని మందులు పిచికారీ చేసినా తెగులు మాత్రం తగ్గడం లేదు. మొక్కలన్ని వడబారి పోతున్నాయి. పూత, పిందె రాలి పోతున్నాయి. దీంతో గత్యంతరం లేక పంటలను పశువులకు మేతగా వదిలేస్తున్నారు.

రూ. 25 వేల పెట్టుబడి...

సేద్యం , విత్తనాలు, రెండు పర్యాయాలు మందు పిచికారీ కలిపి ఒక్కో ఎకరానికి రూ. 20 వేల నుంచి రూ. 25 వేల వరకూ రైతులు పెట్టుబడులు పెట్టారు. మొదట్లో పైరు పచ్చగా ఉండడంతో ఆశించిన దిగుబడి వస్తుందని ఆశపడ్డారు. నల్లి తెగులు సోకడంతో రైతుల ఆశలు ఆవిరయ్యాయి. తెగులు నివారణకు ఒక్కో రైతు రెండు, మూడుసార్లు పురుగు మందులు పిచికారీ చేశారు. అయినప్పటికీ నల్లి తెగులు తగ్గలేదు. పూత, పిందె రాలిపోయి అక్కడక్కడ ఒక్కో చెట్టుకు పది కాయలు చొప్పున కాశాయి. దీంతో ఎకరానికిక్వింటా దిగుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు. కూలీలను పెట్టి అరకొరగా వచ్చిన పంటను కోయించుకోవాలంటే ఒక్కో కూలికి రూ. 500 ఇవ్వాల్సి ఉంది. దీంతో కోత కూలీలు కూడా వచ్చే పరిస్థితి లేకపోవడంతో ఉలవ, మినుము తోటలను పంట కోయకుండానే వదిలేశారు.

ఎండిన ఉలవ పంట

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి..

ఉలవ, మినుము పంటలు సాగు చేసిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఐనముక్కలకు చెందిన వెంకటేశ్వర్లు, తిమ్మాపురానికి చెందిన సుబ్బయ్య, హసనాబాద్‌కు చెందిన వెంకట కోటయ్య తెలిపారు. పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదని వాపోయారు. ప్రభుత్వం ఆదుకోకుంటే అప్పుల ఊబిలో కూరుకుపోవాల్సి వస్తుందని బొమ్మలాపురం గ్రామానికి చెందిన ఖాసిం, చిన్నగుడిపాడుకు చెందిన సుబ్బారావు, యడవల్లికి చెందిన సుబ్బులు అనే రైతులు తెలిపారు. పంట నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మృతుడు తన్నీరు సురేష్

కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య పాల్పడ్డాడు. ఈ ఘటన మార్టూరు సమీపంలోని విజయనగర్ కాలనీ సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది.ఎఎస్ఐ సైదా కథనం ప్రకారం.. రాజుపాలెం శాంతి నగర్ కాలనీకి చెందిన తన్నీరు సురేష్ (42) ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. శుక్రవారం తన చేను లోని చెట్టుకి ఉరివేసుకొని ఉండటాన్ని స్థానిక రైతులు గమనించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాము కాటుకు మహిళ మృతి

ప్రజాశక్తి-కొండపి

మృతురాలు శేషమ్మ

పాము కాటుకు ఓ మహిళ మృతి చెందింది. ఈ ఘటన మండల పరిధిలోని పోలిరెడ్డిపాలెం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఉప్పుటూరి శేషమ్మ (55) గురువారం పచ్చాకు కొట్టుకు పోయింది. పనులు ముగించుకొని ఇంటికి వచ్చింది. రోజులాగే భోజనం చేసి నిద్రించింది. కొద్దిసేపటి తర్వాత కోళ్లు అరుస్తున్నాయి. దీంతో ఆమె అక్కడి వెళ్లి కోళ్లకు ఏర్పాటు చేసిన గూటిలో చేయ్యి పెట్టింది. అదే సమయంలో పాము కాటు వేసింది. ఆమె పెద్దగా కేకలు వేసింది. చుట్టుపక్కల వారు వచ్చి చూసేసరికి శేషమ్మ పడిపోయి ఉంది. వెంటనే స్థానిక ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందింది. స్థానికులు ఘటనా స్థలంలో పామును గురించి కొట్టి చంపారు.

విద్యుత్‌షాక్‌తో యువకుడు మృతి

ప్రజాశక్తి-బాపట్ల

మృతుడు ప్రదీఫ్

విద్యుత్‌షాక్‌తో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన బాపట్ల పట్టణంలోని వివేకానంద కాలనీలో శుక్రవారం చోటు చేసుకుంది. ఈ ఘటనలో దాసి ప్రదీప్(21)అనే యువకుడు అక్కడికక్కడే మతి చెందాడు. పోలీసులు కథనం ప్రకారం...బాపట్ల మండలం నరసాయపాలెం గ్రామానికి చెందిన ప్రదీప్ గత కొంతకాలంగా స్థానిక దగ్గుమల్లివారిపాలెంలో నివాసముంటున్నాడు. భవన నిర్మాణ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. పాత భవనం పనులు చేస్తున్న సమయంలో విద్యుత్‌షాక్‌కు గురై మతి చెందాడు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కేబుల్ ఆపరేటర్ మృతి

ప్రజాశక్తి-కొమరోలు

తిరుపతి రెడ్డి(ఫైల్)

పమాద వశాత్తు విద్యుత్ షాక్ గరికావడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని పోట్టిరెడ్డి పల్లె గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది.ఈ ప్రమాదంలో చేగిరెడ్డి తిరుపతి రెడ్డి (55) మృతిచెందాడు. మృతుడు గ్రామంలో కేబుల్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. ఓ ఇంట్లో కేబుల్ వైరు మరమ్మతులకు గురైంది. దానికి మరమ్మతులు చేస్తుండగా ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్ గురై మృతిచెందాడు. మృతుడి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండిచెయ్యి

సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్

ప్రజాశక్తి - రేపల్లె

రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో కేటాయింపులు లేవని, వైజాగ్ స్టీల్, పోర్టులకు కోత విదించారని, విభజన హామీల ఊసేలేదని, ధనవంతులను మరింత ధనికులను చేసి,పేదలను పీల్చిపిప్పి చేసే విధంగా కేంద్రబడ్జెట్ ఉందని సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో కేంధ్ర బడ్జెట్‌పై ఆయన మాట్లాడారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ ధనికులను మరింత ధనికులుగా చేసి, పేదలను పీల్చి పిప్పి చేసేదిగా ఉందని ఆరోపించారు. భారత ఆర్థిక వ్యవస్థ, ఆరోగ్య పరిస్థితి గురించి కేంద్ర ఆర్థిక మంత్రి గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ దేశం ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థికసంక్షోభం బడ్జెట్లో అర్థం అవుతుందని అన్నారు. కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కు నిరాశే మిగిలిందని అన్నారు. రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీల నేతలు సహా అధికార వైసిపి కేంద్రబడ్జెట్ ద్వార రాష్ట్రానికి రావలసిన నిధులు రాబట్టడంలో విఫలమైందని ఆరోపించారు. విభజన చట్టంలోని అంశాలకు, కేంద్ర విద్యా సంస్థలకు ఎటువంటి కేటాయింపులు లేవని అన్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్, విశాఖ పోర్టుకు కేటాయింపులు తగ్గించారని పేర్కొన్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు 2023-24 బడ్జెట్లో రూ.683 కోట్లు కేటాయిస్తే, ప్రస్తుతం రూ.620కోట్లకు కుదించారని తెలిపారు. విశాఖ పోర్టు ట్రస్టుకు 2023-24 బడ్జెట్లో రూ.276కోట్లు కేటాయిస్తే, ప్రస్తుతం రూ.150కోట్లకు తగ్గించారని అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీకి గత బడ్జెట్లో రూ.112.08, గిరిజన యూనివర్సిటీకి రూ.40.67కోట్లు కేటాయించగా ఈసారి ఏమీ కేటాయించలేదని అన్నారు. కేంద్ర విద్యా సంస్థలు ఐఐటి, ఐఐఎం, ఎన్ఐఐటి, ఐఐఎస్ఐఆర్, ట్రిపుల్ ఐటి, ఎయిమ్స్ వంటి వాటికి కేటాయింపులు లేవని తెలిపారు. విశాఖ రైల్వేజోన్, కడప ఉక్కుపరిశ్రమ, దుగ్గిరాజపట్నం పోర్టు, రాజధాని నిర్మాణానికి నిధులు, పోలవరం ప్రాజెక్టుకు మొండి చెయ్యే మిగిలిందని అన్నారు. వైజాగ్, విజయవాడ మెట్రోలకు బడ్జెట్లో ఊసేలేదని తెలిపారు. వెనుకబడిన జిల్లాల నిధుల గురించి కనీసం ప్రస్తావనే లేదని అన్నారు. అభివృద్ధి నిరోధక కేంద్రబడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ఈనెల 7, 8 తేదీల్లో ఢిల్లీలో జరిగే ధర్నాల్లో కార్మికవర్గం,పేదలు పాల్గొనాలని కోరారు. సమావేశంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కె ఆశీర్వాదం, కెవి లక్ష్మణరావు పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో సిపిఎం కార్యదర్శి సిహెచ్ మణిలాల్

పోలీసు స్టేషన్లో సిపిఎం, జనసేన నాయకులు

సిపిఎం, జనసేన నేతల అరెస్టు

ప్రజాశక్తి - చిన్నగంజాం

ఇసుక అక్రమ తవ్వకాలపై జనసేన, సిపిఎం పార్టీల చలో చిన్నగంజాం కార్యక్రమ పిలుపు మేరకు పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేశారు. శుక్రవారం తెల్లవారు జాము నుండే అరెస్టుల పరంపర కొనసాగించారు. జనసేన రాష్ట్ర నాయకులు పెదపూడి విజయ్ కుమార్, వేటపాలెంలో ఆమంచి స్వాములుకు పోలీసులు 41వ నోటీసులు ఇచ్చి హౌస్ అరెస్ట్ చేశారు. సిపిఎం నాయకులు జి ప్రతాప్ కుమార్, జనసేన నాయకులు సందు శ్రీనివాసరావు, వాసు, గంట వెంకటేష్, తదితరులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

సంపూర్ణేష్‌బాబుతో దేవరాజు, భవానీప్రసాద్

బీచ్‌లో సంపూర్ణేష్ బాబు సందడి

ప్రజాశక్తి - చీరాల

రామాపురం బీచ్ ఫామ్ కోస్ట్ రిసార్ట్స్ వద్ద బైకుపై యువ కథానాయకుడు సంపూర్ణేష్ బాబు శుక్రవారం సందడి చేశారు. బీచ్‌కి వచ్చిన హీరో సంపూర్ణేష్‌బాబును డాక్టర్ భవాని ప్రసాద్, డాక్టర్ తాడివలస దేవరాజు రామాపురం పామ్ కోస్ట్ రిసార్ట్స్ నందు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ చీరాల పరిసర ప్రాంతాలు షఉటింగ్లకు అనుకూలమైనని అన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో తక్కువ బడ్జెట్‌తో సినిమాలు చేయవచ్చని తెలిపారు. చీరాల్లో ప్రతిభ కలిగిన యువకులు సినిమా ఇండస్ట్రీ వైపు మక్కువ కలిగి ఉన్నారని అన్నారు. చీరాల ప్రాంతంలో షఉటింగులు చేసి చీరాల అభివృద్ధిలో తమ వంతు సహకారం అందించాలని కోరారు.

గడియార స్తంభం సెంటర్లో కాంగ్రెస్ నేతల నిరసన

కాంగ్రెస్‌తోనే దేశానికి మంచి రోజులు

ప్రజాశక్తి - చీరాల

కాంగ్రెస్ అధికారానికి వస్తేనే దేశానికి మంచి రోజులని కాంగ్రెస్ నాయకులు నీలం శామ్యూల్ మోజెస్ అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శుక్రవారం నిరసన ర్యాలీ చేశారు. స్థానిక గడియార స్థంభం సెంటర్లోని డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. పీసీసీ అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిలరెడ్డి పగ్గాలు చేపట్టారని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ప్రత్యేక హెూదా, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నినదిస్తూ ఉద్యమం చేస్తున్నారని తెలిపారు. ఆమె దీక్షకు అందరం సంఘీభావం తెలపాలని కోరారు. కులు, మతాల వారీగా ప్రజలను విడగొట్టాలనే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించు కోవాలని అన్నారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకు వద్దామని తెలిపారు. బిజెపి విద్వేష రాజకీయాలను తిప్పికొట్టాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సయ్యద్ అలీమ్ బాబు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

అక్రమ కేసులతో ఏలూరి ప్రతిష్ట దెబ్బతీయలేరు

ప్రజాశక్తి - పర్చూరు

నియోజకవర్గం గత 10ఏళ్లుగా ప్రశాంతంగా ఉందని, అరాచకాలు, అలజడి, దౌర్జన్యాలు చేస్తే ఎవరు భయ పడరని, అక్రమ కేసులు, అరెస్టులతో తమ నాయకుడు ఏలూరి సాంబశివరావు క్యాడర్‌ను భయపెట్టలేరని టిడిపి మండల అధ్యక్షుడు షేక్ శంషుద్దీన్ అన్నారు. అక్రమ కేసులతో ఎమ్మెల్యే ఏలూరి ప్రతిష్టను దెబ్బతీయ లేరని చెప్పారు. ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చి అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు పరిచయం చేసి ప్రగతి పథంలో నిలిపారని అన్నారు. టిడిపి కుటుంబం ఒక క్రమశిక్షణ కలిగిందని అన్నారు. కేసులకు అరెస్టులకు భయపడరని పేర్కొన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎక్కడ అభివృద్ధి చేసిన దాఖలాలు లేవన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని అక్రమాలు, అరాచకాలు, దౌర్జన్య వసూళ్ళకు వైసిపి పాల్పడుతుంది ఆరోపించారు. బహిరంగంగా మైనింగ్, ఇసుక, రేషన్ బియ్యం అక్రమ వసూలు చేస్తుంది ఎవరో చిన్నపిల్లలకు కూడా తెలుసని అన్నారు. మచ్చలేని స్వచ్ఛమైన నాయకుడు సాంబశివ రావని అన్నారు. వైసిపి నాయకులకు కూడా సేవ మంచి తనం ఉన్న వ్యక్తి ఏలూరి అని వైసిపి నేతలే చెబుతారని అన్నారు. ఎమ్మెల్యే ఏలూరిపై విమర్శలు చేసిన నాయకులందరూ ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరారు. ఏలూరిపై విమర్శలు మానుకొని ప్రజలకు సేవ చేసి మంచితనంతో మెలగాలని అన్నారు. ఏలూరిపై గెలవ లేమనే భయంతో తాడేపల్లి పెద్దల ప్లాన్ ప్రకారం ఒక వైసీపీ నేత కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కత్తులు, కర్రలు, కారంతో వచ్చిన వైసిపి గుండా ఎక్కడని పోలీసులను ప్రశ్నించారు. దాడికి వచ్చిన వ్యక్తిని వదిలి ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఫ్యాక్టరీ యజమానులు, టిడిపి నాయకులపై కేసులు నమోదు చేయడం చూస్తే శాంతి బద్రతలు ఎలా ఉన్నాయో అర్థం అవుతుందని అన్నారు. టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని, నిబంధనలు తుంగలో తొక్కి అధికార వైసిపికి వత్తాసు పలికిన అధికారులు అందరూ తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఎవి కృష్ణ, కొండగంటి శివ, చెరుకూరి శ్రీధర్, శ్రీరామ్ వెంకట సుబ్బారావు, అప్పలనేని వెంకటేశ్వర్లు, దాసి కిరణ్, కొరిటాల సురేష్, డి వెంకటస్వామి, కోడూరి శేష బ్రహ్మాచారి, అప్పలనేని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సమావేశంలో టిడిపి మండల అధ్యక్షుడు షంషుద్దీన్

అక్రమార్కులపై చర్యలకు సిద్ధం

ప్రజాశక్తి - బాపట్ల

స్థానిక పురపాలక సంఘంలో వివిధ విభాగాల్లో సిబ్బంది ప్రక్షాళన దిశగా కొత్త కమిషనర్ రామచంద్రారడ్డి అడుగులు వేస్తున్నారు. పనికి డుమ్మా కొట్టి తిరుగుతున్న సిబ్బందిపై చర్యలకు సిద్ధమయ్యాడు. అందులో భాగంగా ప్రజారోగ్య విభాగంలో ఇదే కోవకు చెందిన 30మంది ఉద్యోగుల వివరాలు సేకరిస్తున్నట్లు తెలిసింది. శానిటరీ మేస్త్రిగా చలామణి అవుతున్న ఓ ఉద్యోగి బాధ్యతగా విధులు నిర్వర్తించే విధంగా చర్యలు చేపట్టారు. అధికారులతో నమ్మకంగా వ్యవహరిస్తూ కార్యాలయ అంతర్గత విషయాలు ప్రత్యేక ప్రజా సంబంధాలున్న వ్యక్తులకు చేరవేస్తూ మున్సిపాలిటీలో గొడవలకు కారణం మవుతున్న ఓ ఉద్యోగిపై ప్రత్యేకంగా కన్నేసి ఉంచారు. సమర్థవంతమైన మున్సిపల్ కమిషనర్ రావడం వల్లే ఈ ప్రక్షాళన ఆరంభం కావడం పట్టణలో చర్చ నియాంశమైంది.

పురపాలక కార్యాలయం

నివాళులర్పిస్తున్న అశోక్‌బాబు

అనిల్‌కు వరికూటి నివాళి

ప్రజాశక్తి - చుండూరు

మండలంలోని ఆలపాడు గ్రామంలో నిన్న అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించిన చేబ్రోలు అనిల్ కిషోర్ మృత దేహానికి వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు నివాళి అర్పించారు. అతని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు.

క్రీడలతో ఆరోగ్యం : కరణం

ప్రజాశక్తి - చీరాల

క్రీడల్లో యువత ఉత్సాహంగా పాల్గొనాలని, క్రీడలతో శరీర దారుణ్యంతోపాటు మంచి ఆరోగ్యం లభిస్తోందని వైసిపి ఇంచార్జి కరణం వెంకటేష్ అన్నారు. స్థానిక ఎన్ ఆర్ అండ్ పిఎం హైస్కూల్ ఆవరణంలో జిల్లా షఉటింగ్ బాల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఇస్తర్ల బాబురావు, సుభాషిణి దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేషనల్ ఛాంపియన్ షిప్ అండర్-17, 19 షఉటింగ్ బాల్ పోటీలు గురువారం ముగిసాయి. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబురావు మాట్లాడుతూ గత రెండు రోజుల నుండి జరిగిన పోటీల్లో బాలుర విభాగంలో ఆంధ్రప్రదేశ్ జట్టు, బాలికల విభాగంలో మహారాష్ట్ర జట్టు విజయం సాధించినట్లు తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు. స్నేహపూరిత వాతావరణంలో క్రీడల్లో యువత పాల్గొని విజయం సాధించాలని కోరారు.

బహుమతులు అందజేస్తున్న కరణం వెంకటేష్

అలరించిన గాత్ర కచేరి

ప్రజాశక్తి - చీరాల

స్థానిక ఎన్‌విఎస్ అండ్ ఎస్‌జెఆర్ కళ్యాణ మండపంలో సాంస్కృతిక సమితి, చైతన్య భారతి ఆధ్వర్యంలో సంగీత సద్గురు శ్రీ త్యాగరాజు స్వామి ఆరాధన ఉత్సవాలు శుక్రవారం 4వ రోజుకు చేరుకున్నాయి. త్యాగరాజు ఆరాధన ఉత్సవాలు గత నెల 30నుండి సమితి అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ సూర్యదేవర ఉమా మోహన్, డాక్టర్ భాగ్య నారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నై ప్రాంత వాసి కృతి ఎస్ భట్ గాత్ర కచేరి ఎంతగానో ఆనందింప చేసింది. ఈ ఉత్సవాలలో పలువురు హాజరై తమ కళా ప్రతిభను ప్రదర్శించారు.

చెరుకుపల్లిలో 'గడప గడపకూ'

ప్రజాశక్తి - చెరుకుపల్లి

వైసిపి ఇన్చార్జి డాక్టర్ గణేష్ మండలంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. గత వారం రోజులుగా వివిధ గ్రామాల్లో ఆయన గపడ గడపకు వెళ్లి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో తనను ఆదరించాలని కోరారు. గతంలో తన తల్లి, మాజీ మంత్రి డాక్టర్ ఈవూరి సీతారావమ్మను ఆదరించినట్లుగా తనను కూడా ఆదరించాలని కోరుతూ విస్తృతంగా పర్యటించారు. నడింపల్లి పంచాయతీలోని అనగానివారిపాలెంలో పర్యటించారు. కార్యక్రమంలో డాక్టర్ ఈవూరి కేశవతి, డాక్టర్ ఈవూరి సృజన్ ప్రజలతో మమేకమవుతూ గడపగడపకు వెళ్లి ప్రజలను కలిశారు.

గడప గడపకూ వైసిపి ఇన్చార్జి డాక్టర్ గణేష్

'వాసవీ' సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - పర్చూరు

వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు మామిడిపాక ప్రసాదరావు, పోలిశెట్టి గురుబాబు తెలిపారు. ఆర్యవైశ్య సోదరీ, సోదరులు హాజరు కావాలని కోరారు.

నిరసన తెలుపుతున్న తెలుగు యువత నాయకులు

తెలుగు యువత వినూత్న నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మెగా డిఎస్‌సి పేరుతో దగా చేసిన జగన్ సర్కార్ తీరును ఖండిస్తూ తెలుగు యువత, టిఎన్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం జరిగింది. నిరుద్యోగులను సిఎం జగన్ మోసం చేసిన తీరును ఎండగడుతూ, స్థానిక బాపూజీ మార్కెట్ కాంప్లెక్ వద్ద ఉన్న గాంధీజీ విగ్రహం వద్ద చెవిలో పువ్వులు, కళ్ళకు గంతలు కట్టుకొని వినూత్న రీతిలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగు యువత ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు ముత్తన శ్రీనివాసులు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో మరో 20 రోజుల్లో నోటిఫికేషన్ వస్తుంటే ఇప్పుడు డిఎస్‌సి నోటిఫికేషన్ పేరుతో యువతను మోసం చేయడం చాలా దారుణమన్నారు. ఇన్ని సంవత్సరాలు నిద్ర పోయిన సిఎం జగన్ రెడ్డి నేడు మేలుకోవటం విడ్డూరంగా ఉందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షులు తిప్పర మల్లి రవితేజ, నగర యువత అధ్యక్షులు నల్లమోతు రమేష్, కొత్తపట్నం మండల అధ్యక్షులు పిన్నిక దేవప్రసాద్, కొప్పురావూరి సురేష్, మంచు లలిత్, బ్రహ్మ స్వరూప్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నియోజకవర్గంలోని క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జిలు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ముందుకెళ్ళాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఒంగోలు నియోజకవర్గ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలతో సమగ్ర శిక్షణా సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశంలో కొత్తపట్నం. ఒంగోలు నగరం, మండల ఇన్‌చార్జి లతో బాబు షఉ్యరిటీ భవిష్యత్తు గ్యారెంటీ బాండ్స్ త్వరగా పూర్తి చేయటం, టెలిగ్రామ్ యాప్ ఇన్‌స్టాలేషన్, కొత్తగా వచ్చిన ఓటర్ల జాబితా మరోసారి పరిశీలన చేసుకోవటం, 60 ఓట్లకు ఒకరిని కుటుంబ సాధికార సభ్యులుగా నియమించుకోవడం వంటి అంశాలను వివరించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఇన్‌చార్జి వారి పరిధిలో ఓట్ల పరిశీలన త్వరగా పూర్తి చేసుకొని, దొంగ ఓట్లను గుర్తించాలని, కొత్త ఓటర్లను చేర్పించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ చేపట్టిన బాబు షఉ్యరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ బాండ్స్‌కార్యక్రమాన్ని ఇంకా చేయని బూత్‌లలో త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతి ఇన్‌చార్జి సోషల్ మీడియా ద్వారా జగన్మోహన్ రెడ్డి ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలకు వివరించి వారికి అండగా టిడిపి నిలుస్తుందని పట్టణ, గ్రామాలలో కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఒంగోలు నగరం, గ్రామాలలో స్థానికంగా ఉన్న సమస్యలపై తెలుగుదేశం పార్టీ నాయకులు పోరాటం చేయాలన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో చేసిన అభివద్ధిని వివరిస్తూ నేటి వైసీపీ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అన్యాయాలపై ప్రజల పక్షాన పోరాటం చేయాలన్ని సూచించారు. కార్యక్రమం లో పార్టీ పరిశీలకులు కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, ద్వారాబాకుల శ్రీనివాసులరెడ్డి, జూటూరి కష్ణ, షేక్ కఫిల్ బాషా, బండారు మదన్, దాయినేని ధర్మ, కమ్మ వెంకటేశ్వర్లు, పి. వెంకటేశ్వరడ్డి, గ్రూప్ ట్రైనర్ గోపు వీరాంజనేయులు, ఐటిడి ఇన్‌ఛార్జి ఇంచార్జి నక్కా శ్రీను, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దామచర్ల జనార్ధన్‌రావు, పాల్గొన్న క్లస్టర్, యూనిట్ బూత్ ఇన్‌ఛార్జులు

4న హాకీ జట్ల ఎంపిక

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాలికలు, సబ్ జూనియర్ బాలురు, బాలికల జట్ల ఎంపికలు ఒంగోలు డిఆర్‌ఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఈనెల 4వ తేదీ జరుగుతాయని అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఏవి రమణారెడ్డి ఏ. సుందరరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్ కార్డు, జనన ధృవీకరణ పత్రం తీసుకొని రావలెనని సూచించారు ఎంపికైన జూనియర్ బాలికల జట్టు ఈనెల 9 నుండి 11వ తేదీ వరకు శ్రీకాకుళంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. సబ్ జూనియర్ బాలుర టీమ్ ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు కర్నూలు జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు జూనియర్ బాలికల ఎంపికలకు వచ్చే క్రీడాకారులు 2005 జనవరి 1 తరువాత జన్మించిన వారై ఉండాలన్నారు. సబ్ జూనియర్ బాలురు, బాలికలకు ఎంపికలలో పాల్గొనే క్రీడాకారులు 2008 జనవరి 1 తర్వాత జన్మించిన వారే ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు పిఇటి టి రవికుమార్ 9666067764, పి.రవి 98498 97755 మొబైల్ నెంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

పర్యావరణ విద్య పరీక్ష వాయిదా

ఆర్‌ఐఒ ఏ.సైమన్ విక్టర్ వెల్లడి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాలు ప్రకారం మొదటి సంవత్సరం ఇంటర్ విద్యార్థులకు శని వారం నిర్వహించవలసిన పర్యావరణ విద్య పరీక్ష వాయిదా పడినట్లు ఆర్‌ఐఒ ఏ. సైమన్ విక్టర్ తెలిపారు. ఈ పరీక్షను ఈనెల 23న ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ అందరూ తమ విద్యార్థులకు ఈ సమాచారంను తెలియచేయాలని ఆర్‌ఐఒ కోరారు.

ఎంపీ మాగుంట వెంటే మాదిగలు

- మాగుంటతో మాట్లాడాక భవిష్యత్ కార్యాచరణ
- కొమ్ము సుజన్ మాదిగ వెల్లడి

మాట్లాడుతున్న సుజన్ మాదిగ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా రాజకీయాల్లో అజాత శత్రువుగా ఉన్న ఒంగోలు పార్లమెట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డితోనే మాదిగల రాజకీయ ప్రయాణమని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ ప్రకటించారు. శుక్రవారం ఒంగోలు అంబేద్కర్ భవన్‌లో జరిగిన అత్యవసర కార్యవర్గ సమావేశంలో సుజన్ మాట్లాడుతూ మాగుంట శ్రీనివాసులు రెడ్డి దళితుల పక్షపాతి అని, మాగుంట కుటుంబం దళిత బహుజనులకు నాలుగు దశాబ్దాలుగా అండగా ఉందన్నారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి పట్ల వైసిపి అధిష్టానం అమర్యాదగా ప్రవర్తించడాన్ని ఖండిస్తున్నామన్నారు. రాజకీయాలలోకి వచ్చి మాగుంట కుటుంబం దివంగత ఎంపి మాగుంట సుబ్బ రామరెడ్డిని కోల్పోయిందన్నారు. కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా మాగుంట కుటుంబాన్ని నెల్లూరు, ప్రకాశం జిల్లా ప్రజలు అభిమానిస్తారనే విషయం ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని కించపరిచేలా మాట్లాడటం దళిత బహుజనులను బాధించిందన్నారు. మాదిగలు ఎప్పుడూ మంచితోనే ఉన్నారని, ఉంటారన్నారు. రాజకీయంగా మాగుంటకు అన్యాయం జరిగిందని, అవమానం జరిగిందని మాదిగ సంక్షేమ పోరాట సమితి భావిస్తున్నట్టు సజన్ మాదిగ ప్రకటించారు. రాజకీయంగా పరాభవానికి గురైన ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డికి మాదిగల మద్దతు ఉంటుందన్నారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఒంగోలు వచ్చాక ఆయనను వ్యక్తిగతంగా కలిసి భవిష్యత్ కార్యాచరణ నిర్ణయిస్తామని సుజన్ తెలిపారు. సమావేశంలో జంద్రాజుపల్లి ఆంజనేయులు, గంగవరపు శేఖర్, కన్నా అభిషేక్ , శేషారావు పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకుంది వైసీపీ నాయకులే..

టిడిపి ఇన్‌ఛార్జి ముత్తుముల

ప్రజాశక్తి-గిద్దలూరు

నాడు తెలుగుదేశం హయాంలో పట్టణంలో అనేక అభివద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడితే అప్పటి వైసీపీ నాయకులు అడ్డుకున్నారని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబు షఉ్యరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 5వ వార్డులో పర్యటించిన అశోక్ రెడ్డి ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి టీడీపీ, జనసేనల ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను మహిళలకు వివరించారు. అనంతరం వార్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన సమస్య అయిన త్రాగునీటి సమస్య పరిష్కారానికి గుండ్లమోటు నుండి పైపు లైను ద్వారా నీరు అందించానని, అదే విధంగా పేద ప్రజలకు ఎన్టీఆర్ టిడ్కో గహాలను మంజూరు చేశానని, అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి పెన్షన్లు అందించానని, సగిలేరు వాగు మరమ్మత్తులకు నిధులను మంజూరు చేశానని, అనారోగ్యంతో బాధపడే వారికీ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించానని, పట్టణంలో ప్రతీ వీధికి వంద శాతం సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణాలకు నిధులను మంజూరు చేయిస్తే ప్రజలకు మేలు చేసే అభివద్ధిని అడ్డుకుంది గిద్దలూరుకు చెందిన వైసీపీ పాలకులు కాదా అని ప్రశ్నించారు. అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన వైసీపీ పాలకులు ఏ రోజు అయినా గిద్దలూరు అభివద్ధి పై దష్టి పెట్టారా అని, గిద్దలూరు పట్టణంలో రైల్వే గేట్ సమస్యతో ప్రజలు ఇక్కట్లు పడుతుంటే ఈ గుడ్డి ప్రభుత్వానికి, దద్దమ్మ పాలకులకు కనిపించలేదా అన్నారు. నేను మీ ఇంటి బిడ్డను ఎల్లవేళల మీకు అందుబాటులో ఉంటూ మీకు ఏ సమస్య వచ్చిన మీ ముందుంటానని, గతంలో మీ మద్దతుతో శాసనసభ్యునిగా ఎన్నికై నియోజకవర్గంలో ఎంతో అభివద్ధి చేశానని, రాబోయే ఎన్నికల్లో మరొకసారి మీ అందరూ నన్ను ఆదరించాలని, మీ అందరి ఆశీర్వాదంతో గెలుపొంది గిద్దలూరు నియోజకవర్గంలో మరింత అభివద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు స్థానిక టీడీపీ నాయకులు జిల్లెల్ల సంపత్ కుమార్ రెడ్డి, బచ్చనబోయిన సతీష్ కుమార్, యల్లా రంగసాయి, దప్పిలి నిరంజన్ రెడ్డి, దప్పిలి శ్రీనివాసరెడ్డి, పసుపుల ప్రసాద్, కాశయ్య, ఠాగూర్, నీరజ, మరియు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, ప్రధాన కార్యదర్శి పందీటి రజిని బాబు, గిద్దలూరు మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, దప్పిలి భాస్కర్ రెడ్డి, పాలుగుళ్ళ ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్లు బిల్లా రమేష్ యాదవ్, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షేక్ పెద్ద మస్తాన్, రాష్ట్ర బీసీ కార్యదర్శి బైలడుగు బాలయ్య యాదవ్, మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

కరపత్రాలు అందజేస్తున్న టిడిపి ఇన్‌ఛార్జి ముత్తుముల

టిడిపితోనే 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

పార్టీ ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు

కరపత్రాలు అందజేస్తున్న ఎరిక్షన్‌బాబు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

భవిష్యత్‌కు గ్యారెంటీ టిడిపితోనే సాధ్య మని టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. పెద్ద దోర్నాల మండలంలోని వైచెర్లోపల్లి, చెరువుగూడెంలలో శుక్రవారం బాబు షూరిటీ–భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ మహిళలకు టీడీపీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలకు ష్యూరిటీ బాండ్లను అందజేశారు. గ్రామాల్లోని బూత్ ఇన్‌ఛార్జులు ఇంటింటికీ వెళ్ళి టీడీపీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి ప్రతి కుటుంబం సమాచారాన్ని టెలిగ్రామ్ బాట్‌లో అప్‌డేట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి, నాయకులు భట్టు సుధాకర్‌రెడ్డి, అంబటి వీరారెడ్డి, షేక్ మాబు, దొడ్డా శేషాద్రి, శ్రీనివాస యాదవ్, ఆదిరెడ్డి, సర్పంచ్ గుండారెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీట మునిగిన జగనన్న కాలనీ రహదారులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రభుత్వం పేదలకు కేటాయించాలని స్థలాల్లో మౌలిక వసతులు లేక గృహ నిర్మాణాలు చేపట్టడమే కష్టంగా మారింది. ప్రస్తుత తరుణంలో రూ.లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన పైప్ లైన్ లీకులు కావడంతో రహదారిలు నీట మునిగాయి. వర్షాకాలన్ని తలపిస్తున్నాయి. మండలంలో అతిపెద్ద లేఔట్ అయిన భట్టిప్రోలు జగనన్న కాలనీలోని పైపులైను అస్తవ్యస్తం అయ్యింది. దీంతో ఎక్కడికి అక్కడ పైపులు పగిలిపోయాయి. నీళ్ల వృధాగా పోతున్నాయి. ఆ నీటితో రహదారులు నిండి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో ఇప్పుడిప్పుడే గృహ నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులకు మెటీరియల్ తరలించు కునేందుకు రహదారిపైకి నీళ్ల రావడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. నిన్న మొన్నటి వరకు వర్షాకాలం కావడంతో రహదారులు అనుకూలంగా లేక పనులు చేసుకోలేదు. ప్రస్తుతం ఎండిపోయి వాహనాల రాకపోకలకు అనుకూలంగా ఉన్న తరుణంలో రోడ్డుపై నీళ్ల చేరి ఇబ్బందికరంగా మారింది. నాసిరకం పైపులైన్లు నిరంతరం లీక్ అవుతున్నాయని లబ్ధిదారులు వాపోతున్నారు. వెయ్యి మందికి

పైపులు లీకై మునిగిన రహదారులు

పైగా లబ్ధిదారులున్న కాలనీలో మౌలిక వసతులు లేక పోవడం, దీనిలో కూడా ప్రధానమైన రహదారులు కూడా సిద్ధం చేయకపోవడంతో గత మూడేళ్లుగా నానా అవస్థలు పడుతున్నారు. గృహ నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ తరలించుకున్నందుకు రహదారులు అనుకూలంగా లేకపోయినప్పటికీ అధికారులు మాత్రం పదేపదే నిర్మాణాలు చేపట్టాలని లబ్ధిదారులపై ఒత్తిడి చేస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కాలనీ చివరి వరకు అందని నీరు

ఇదిలా ఉండగా కాలనీలో పూర్తిస్థాయిలో పైపులై నిర్మాణం చేపట్టలేదు. అదీకాక లబ్ధిదారులందరికీ గృహ నిర్మాణాలకు అవసరమైన నీరు అందటం లేదని వాపోతున్నారు. ప్రధాన రహదారుల్లో ఏర్పాటు చేసిన పైపులైన్ కూడా పగిలి పోతుండటంతో చివరి వరకు నీరు చేరక గృహ నిర్మాణాలకు ఇబ్బందికరంగా మారిందని వాపోతున్నారు. ఈపాటికే మండల పరిషత్ నిధులు వినియోగించి ఏర్పాటు చేసిన పైపులైను లీక్ అవుతుంది. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు కానీ, మండల పరిషత్తు, పంచాయతీ అధికారులు పట్టించుకోవటం లేదని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. కేటాయించిన నిధులతో జరిగిన పనుల్లో నాణ్యత లోపాన్ని పరిశీలించాల్సిన అధికారులు, ఎంపీడీఓ సైతం పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో గృహ నిర్మాణాలు పూర్తిస్థాయిలో చేపట్టకపోవడంతో రైతులు పశువులను మేపుకోవటం వలన నాసిరకంగా ఉన్న పైపులు పగిలిపోతున్నాయని లబ్ధిదారులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి గృహ నిర్మాణాలు చేపట్టేందుకు అవసరమైన నీరు సక్రమంగా ఇచ్చే విధంగా చూడాలని, కాలనీలో ప్రధాన రహదారికి తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

మౌంట్‌ఫోర్డ్‌కు నివాళులర్పిస్తున్న విద్యార్థులు

మౌంట్ ఫోర్ట్‌కు నివాళి

ప్రజాశక్తి -రేపల్లె

మౌంట్ ఫోర్ట్ పాఠశాల వ్యవస్థాపకులు సెయింట్ మౌంట్ ఫోర్ట్ జయంతి పాఠశాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మౌంట్ ఫోర్ట్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాల విద్యార్థులు మౌంట్ ఫోర్ట్ జీవిత చరిత్రను, సొసైటీ ఏర్పాటు చేయుట గురించి నాటిక రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వచ్ఛందంగా నగరం మండలం లోని అల్లపర్రు గ్రామంలో ఉన్న అమ్మబడి వృద్ధుల ఆశ్రమంను సంద ర్శించారు. అక్కడ ఉన్న వృద్ధులకు నిత్య వసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ జాన్ పాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి -యద్దనపూడి

మండలంలోని సూరవరపుపల్లి ప్రాథమిక పాఠశాల (ఎస్‌సి) హెచ్‌ఎం శారద విద్యార్థులను అభినందించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల గుంటూరులో జరిగిన కార్యక్రమంలో చేతి వ్రాత పోటీల్లో బహుమతులు సాధించారు. సర్పంచ్ వెంకటప్పయ్య, ఎఒఇఒ గోపి, హెచ్‌ఎం విద్యార్థులును అభినందించారు. ఎంఇఒ గోపి మాట్లాడుతూ విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు సాటి ఎవరు రారని అన్నారు. విద్యార్థులు బొల్లాపల్లి చరణ్ తేజ్, వంజా కీర్తి, జెస్సి బహుమతులు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అనంతవరం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రాఘవరెడ్డి, ఉపాధ్యాయులు రామ్ మోహన్, రవి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలిస్తున్న అధికారులు

పోలింగ్ కేంద్రాల్లో పరిశీలన

ప్రజాశక్తి - యద్దనపూడి

మండల కేంద్రమైన యద్దనపూడి పాఠశాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని ఎంఇఒ గోపి, పోలీసు సిబ్బంది శుక్రవారం పరిశీలించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు, సూచనలు మేరకు పోలింగ్ కేంద్రాల్లోని సౌకర్యాలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల్లోని సౌకర్యాలును హెచ్‌ఎం రావి శ్రీనివాసరావు వివరించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పంగులూరు ఎస్‌ఐగా సురేష్

ప్రజాశక్తి- సంతమాగులూరు

నూతన ఎస్‌ఐగా పి సురేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అమృతలూరు నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన ఎస్‌ఐ ఎంవి శివకుమార్ ఈపురుపాలెం స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఎస్‌ఐ సురేష్ మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కల్పించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఎస్‌ఐ పి సురేష్

'ఆడుదాం ఆంధ్రా' అంతా మోసం

కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన అద్దంకి క్రికెట్ టీం

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్లలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీల్లో అంతా మోసం అంటూ నినాదాలు చేస్తూ అద్దంకి క్రికెట్ టీం అభ్యంతరాలు తెలపడంతో క్రికెట్ పోటీలు ఆగిపోయాయి. బాపట్ల ఆర్ట్స్ కళాశాల క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర క్రికెట్ టోర్నమెంట్లో పర్చూరు టీంలో జాబితాలో పేర్లు లేని ఆటగాళ్ల క్రికెట్ ఆడుతున్నారని అద్దంకి క్రీడాకారులు కలెక్టరుకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నకిలీ ఆధార్ కార్డులు సృష్టించి పర్చూరు క్రికెట్ టీంలో ఆడుతున్నారని అద్దంకి క్రికెట్ టీం క్రీడాకారులు ఆరోపించారు. జనవరి 31న ముగించాల్సిన ఆడుదాం ఆంధ్ర క్రికెట్ పోటీలు ఇప్పటివరకు పూర్తి కాలేదన్నారు. వేలిముద్రల సాయంతో పర్చూరు టీంలో ఆడుతున్న నకిలీ క్రీడాకారులను నిగ్గు తేల్చాలని కోరారు. ఆడుదాం ఆంధ్రాలో జరుగుతున్న మోసాలపై కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదుల పేర్కొన్నట్లు అద్దంకి ఆటగాళ్ల

అద్దంకి క్రికెట్ క్రీడాకారులతో మాట్లాడుతున్న రూరల్ సీఐ

తెలిపారు. ఆట జరగాల్సిన పద్ధతిలో కాకుండా మరొక పద్ధతిలో జరుగుతుందంటూ అద్దంకి క్రీడాకారులు ఆందోళన వ్యక్తం చేశారు. పర్చూరు టీంలో అసలు రిజిస్ట్రేషన్ కాని ఐదుగురు కొత్త వ్యక్తులు ఆడుతున్నారంటూ ఆరోపిస్తున్నారు. నిర్వాహకులు అసలు అవగాహన లేకుండా మ్యాచ్‌లను నిర్వహిస్తున్నారంటూ అద్దంకి క్రీడాకారులు ఆరోపిస్తున్నారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. దీనిపై ఆరా తీస్తున్నారు.

డాక్టర్ దేవపాలనకు సాహితీ పురస్కారం

ప్రజాశక్తి - అద్దంకి

కవి, పరిశోధకులు, అధ్యాపకులు, విశ్రాంత ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, జానపద కళాపీఠం అధ్యక్షులు డాక్టర్ యు దేవపాలనకు పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ సాహిత్య పురస్కారం ఇవ్వనున్నట్లు ట్రస్టు అధ్యక్షుడు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, సాహితీ మిత్ర మండలి అధ్యక్షులు లక్కరాజు చంద్రశేఖర్ తెలిపారు. వీరి రచనలు వేట కొడవలి, విత్తనం శిరసెత్తాలి, బ్రతుకుబాట, జ్ఞానపథం, చందలూరి గ్రామ చరిత్ర-1, 2, కార్మికుల, కర్షకులపక్షాన తన

డాక్టర్ దేవపాలన

కవితల్లో బలమైన గొంతుక వినిపించిన అభ్యుదయవాది అని పేర్కొన్నారు. ఈనెల 4న మారంవారి సేవాసదన్‌లో ఈ సాహిత్య పురస్కారాన్ని ఇస్తున్నట్లు పురస్కార ప్రకటించారు. సాహిత్య పురస్కార ద్రవ్యం రూ.5వేలతో పాటు జ్ఞాపిక, సన్మానపత్రం, పట్టుబట్టలతో సన్మానించనున్నట్లు తెలిపారు. పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ ఛారిటబుల్ ట్రస్టు సాహితీ పురస్కారాలు-2023లోనూ వాడ్రేవు చిన వీరభద్రుడు, డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, డాక్టర్ రేవూరి అనంత పద్మనాభరావుకు అందజేసినట్లు తెలిపారు.

కక్ష సాధింపుతోనే ఏలూరిపై కేసు

ప్రజాశక్తి - బాపట్ల

కక్ష సాధింపులతోనే టిడిపి జిల్లా అధ్యక్షులు, పర్చూరు ఎంఎల్‌ఎ ఏలూరు సాంబశివరావుపై అక్రమ కేసులు బనయించారని టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ ప్రకటనలో ఆరోపించారు. సాంబశివ రావుకు సంబంధం లేని కంపెనీలో ఆధారాలు లేకుండా అక్రమంగా చేసి పెట్టారని అన్నారు. పర్చూరు నియోజకవర్గంలో దొంగ ఓట్లును బయట పెట్టిన వ్యక్తిపై కావాలని కక్ష పెట్టుకొని ఇలా చేశారన్నారు. రానున్న ఎన్నికలో వైసీపీ ఓడిపోతుందనే భయంతోనే సాంబశివ రావుపై అక్రమ

టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ

కేసు పెట్టారన్నారు. రాజకీయంగా ఎదుర్కొన లేక అక్రమ కేసులకు తెరతీశారని ఆరోపించారు. టిడిపిని దెబ్బతీయాలనే లక్ష్యంతోనే టిడిపి మద్దతు దారులైన గ్రానైట్ కంపెనీలపై వైసిపి రౌడీ మూకలను వెంటబెట్టుకుని వచ్చి దాడులు చేశారని ఆరోపించారు. వైసిపి పాలనలో అక్రమాలతో ప్రజలు విసిగి పోయి ఉన్నారని అన్నారు. అక్రమ కేసులు, దాడులతో టిడిపి విజయాన్ని ఆపలేరని పేర్కొన్నారు. తక్షణం అక్రమ కేసులు మానుకోవాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి తగిన గుణపాఠం చెపుతారని అన్నారు.

ఫలితాలను వెల్లడిస్తున్న శ్రీరామచంద్రమూర్తి

ప్రతిభా పురస్కారానికి పరీక్షలు

ప్రజాశక్తి - అద్దంకి

ఎడ్యుకేషనల్ ఎపిఫని సంస్థ ఈనెల ఒకటిన నిర్వహించిన ఈఈఎంటి -2024 ఆన్లైన్ ప్రిలిమ్స్ పరీక్షకు 7వ తరగతి విద్యార్థులు 6089 మంది హాజరుకాగా అందులో 40శాతంపైగా మార్కులు సాధించిన 1864మంది విద్యార్థులు మెయిన్స్ పరీక్షకు అర్హత సాధించారని ఎపిఫని సంస్థ కన్వీనర్ పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. 10వ తరగతి విద్యార్థులు 8583మంది హజరుకాగా అందులో 40శాతంపైగా మార్కులు సాధించిన 2372మంది మెయిన్స్ పరీక్షకు అర్హత సాధించారని అన్నారు. ప్రిలిమ్స్ ఫలితాలను ఆయనతోపాటు డాక్టర్ యు దేవపాలన, చిన్ని మురళీకృష్ణ, న్యాయవాది మహమ్మద్ రఫి సమక్షంలో విడుదల చేశారు. క్రింద కనపరచిన వెబ్ లింకుల ద్వారా మెయిన్స్‌కు అర్హత సాధించిన 7వ తరగతి,10వ తరగతి విద్యార్థుల వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. మెయిన్స్ పరీక్షకు అర్హత సాధించిన వారందరికీ అభినందనలు తెలిపారు. మెరిట్ టెస్ట్ వ్రాయడానికి విద్యార్థులను ప్రోత్సహించిన మన విద్యాశాఖ కమీషనర్ ఎస్ సురేష్ కుమార్, డైరెక్టర్ బి ప్రతాపరెడ్డి, డైరక్టర్ పి పార్వతీ, మెరిట్ టెస్టు కన్వీనర్ వివిఎస్ సుబ్బారావుకు ధన్యవాదాలు తెలిపారు. మెయిన్స్ పరీక్ష రాయడం పట్ల అవగాహన కలిగించడానికి ఈనెల 6న మాక్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కోడ్ తంత్ర సాంకేతికత ద్వారా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల చేత ఆన్లైన్ ప్రోక్టరింగ్ పద్ధతిని ఉపయోగించి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెయిన్స్ పరీక్షలో 50శాతం పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు ఈఈఎన్టి 2024 బహుమతుల ఎంపికకు పరిగణించబడతారని తెలిపారు.

తహశీల్దారుగా శ్రావణ్ కుమార్

ప్రజాశక్తి - బాపట్ల

నూతన తహశీల్దారుగా మామిళ్ళపల్లి శ్రావణ్ కుమార్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ప్రకాశం జిల్లా పొన్నలూరు తహసీల్దారుగా విధులు నిర్వర్తిస్తున్న ఆయన ఎన్నికల బదిలీల్లో భాగంగా బాపట్ల తహసిల్దారుగా వచ్చారు. ప్రజాసమస్యల పరిష్కారానికి విధుల్లో సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలని కోరారు. బాధ్యతలు తీసుకున్న ఆయనను డిటి శ్రీదేవి, విఆర్ఒలు, కార్యాలయ సిబ్బంది అభినందించారు.

తహశీల్దారు శ్రావణ్ కుమార్

పారిశుధ్య కార్మికుల అలవెన్సుల పట్ల నిర్లక్ష్యం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

పంచాయతీల్లో పారిశుధ్య కార్మికులకు రెండు రోజులు పని చేయకపోతేనే గ్రామం మొత్తం దుర్భరమవుతుంది. గ్రామంలో పేరుకుపోయిన చెత్త, చెదారిన్ని తొలగించడంతో పాటు మురుగు కాలవల్లో పూడికతీత చేపడుతూ దుర్వాసనను చవిచూస్తూ ఉంటారు. అలాంటి వారికి ప్రభుత్వం నెల నెలా సక్రమంగా వేతనాలు అందించడంతోపాటు వారికి అవసరమైన సబ్బులు, కొబ్బరినూనె, గ్లౌజులు, మాస్కులు, వివిధ రకాల అవసరతలతో పాటు ప్రతి ఏట యూనిఫామ్ దుస్తులు కూడా అందించాల్సి ఉంది. కానీ అందుకు భిన్నంగా భట్టిప్రోలు పంచాయతీలో గడచిన మూడేళ్లుగా ఇప్పటివరకు ఎలాంటి ఆలయన్స్‌లు అందించిన దాఖలాలు లేవు. గత మూడు రోజుల క్రితం అందజేసిన యూనిఫామ్ కూడా చిరిగిపోయి సొంత బట్టలతో విధులకు రావాల్సిన దుస్థితి ఏర్పడుతుందని వాపోతున్నారు. మురుగు కూపంలో పనిచేసి ఇంటికి వెళ్లి భోజనం చేయడానికి

వేతనాల కోసం అధికారులను నిలదీస్తున్న కార్మికులు (ఫైల్)

కూడా చేతులు దుర్వాసనతో భోజనం చేయలేక పోతున్నామని వాపోయారు. అధికారులను ఎన్నిసార్లు విన్నవించినా అలవెన్స్ పట్ల పట్టించుకోవటం లేదని ఆరోపిస్తున్నారు. పాలకవర్గ సభ్యులు, పాలనాధికారి, సర్పంచ్ సైతం కార్మికుల పట్ల నిర్లక్ష్యం ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం పారిశుధ్య కార్మికులకు తప్పనిసరిగా పంచాయతీలు ఇలాంటి అలవెన్స్‌లను పంచాయితీ నిధుల నుండి అందించాల్సి ఉంది. కానీ పాలకవర్గం పంచాయతీ అధికారులు వారి జేబులో సొమ్ము తీసి ఇచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేజర్ పంచాయతీగా ఉన్న భట్టిప్రోలులో సుమారు 30మంది వరకు కార్మికులు వివిధ రకాల పనిచేస్తుంటారు. ఈపాటికే అనేకమార్లు పండుగ సమయాల్లో కూడా అలవెన్స్‌లు అందుతాయని ఆశించినప్పటికీ నిరాశ ఎదురైందని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి పారిశుధ్య కార్మికులకు అందించాల్సిన వేతనాలు, రాయితీలను ఇప్పించాలని కోరుతున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈపాటికే రెండు, మూడు పర్యాయాలు పారిశుధ్య కార్మికులకు అందించాల్సిన అలవెన్సులను అందించేందుకు బోర్డు మీటింగ్లో కూడా తీర్మానం చేసినట్లు తెలిపారు. సాంకేతిక కారణాలతో జాప్యం జరిగిందని అన్నారు. త్వరలో పాలకవర్గ సమన్వయంతో కార్మికుల ఆలవెన్సులు అందజేస్తామని అన్నారు.

ఎఒ మీరయ్యను సన్మానిస్తున్న ఎంపిపి లలిత కుమారి

ఎఒ మీరయ్యకు సన్మానం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఉత్తమ వ్యవసాయ అధికారిగా అవార్డును అందుకున్న గొల్లపోతు మీరయ్యను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ డివి లలిత కుమారి, జెడ్పిటిసి టి ఉదయ్ భాస్కరి చేతుల మీదుగా శుక్రవారం ఘనంగా సన్మానించారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవం స్కరించుకొని కలెక్టర్ రంజిత్ భాషా చేతుల మీదుగా వీరయ్య అవార్డు అందుకున్నారు. మండల స్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయనను దుశ్శాలవతో సత్కరించారు. కార్యక్రమంలో కార్యాలయ ఎఒ జలజ, ఎపిఎం శ్రీమన్నారాయణ, ఐకెపి సీసీలు రజని, హానోక్, సాంబయ్య, నాయకులు మల్లేశ్వరరావు, బాలాజీ పాల్గొన్నారు.

ఇసుక కొరతతో నిలిచిన గృహనిర్మాణాలు

గృహ నిర్మాణాలకు ఇసుక కొరత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

జగనన్న కాలనీలో గృహాలు నిర్మించుకునే అబ్దిదారులకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా మంజూరు చేస్తుంది. దీనికి గాను సంబంధిత గృహ నిర్మాణ శాఖ అధికారులు లబ్ధిదారులకు బిల్లులు అందజేస్తారు. ఆ బిల్లులతో నియోజకవర్గంలో అందుబాటులో ఉన్న ఇసుకరీచ్‌ల నుండి ఇసుక బాడుగ ఇచ్చి ట్రాక్టర్లతో తరలించుకోవాల్సి ఉంది. కానీ గత కొన్ని రోజులుగా వేమూరు నియోజకవర్గంలోని ఏ ఒక్క రీచ్ నుండి కూడా ఇసుకను తెచ్చుకునేందుకు లబ్ధిదారులకు అవకాశం లేకుండా పోయింది. ఈపాటికే అందుబాటులో ఉన్న కొల్లూరు మండలం జువ్వలపాలెం, గాజులలంక నుండి ఇసుకను తెచ్చుకునేందుకు వెసులుబాటు కలిగింది. కానీ నియోజకవర్గంలో వైసిపి ఇన్చార్జిల పాలనలో మార్పులు, చేర్పులు జరిగిన నాటి నుండి లబ్ధిదారులకు ఇసుక కష్టాలు మొదలయ్యాయని ఆరోపిస్తున్నారు. వర్షాకాల సమయంలో గృహ నిర్మాణాలు చేపట్టేందుకు అవకాశం లేనప్పుడు అధికారులు లబ్ధిదారులు వెంటపడి మరి గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని పదేపదే వత్తిడి చేసేవారని, ప్రస్తుతం కాలనీలో రహదారులు రాకపోకలకు కొంతమేర అవకాశం ఏర్పడగా నిర్మాణాలు చేపట్టుదామని భావించిన లబ్ధిదారులకు ఇసుక అందకపోవటంతో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని వాపోతున్నారు. నియోజకవర్గంలోని ఇసుకరీచ్‌లు నాయకుల జేబులు నింపుకోవటానికే అనే విధంగా ఉన్నాయని ఆరోపిస్తున్నారు. లబ్ధిదారులకు మాత్రం ఇసుక కష్టాలు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవచూపి గృహ నిర్మాణాలు చేపట్టే లబ్ధిదారులకు ఇసుక కొరతను తీర్చాలని కోరుతున్నారు.

వేమూరు ఎస్ఐగా రాజశేఖర్

ప్రజాశక్తి - వేమూరు

ఎస్ఐ రాజశేఖర్

నూతన ఎస్ఐగా రాజశేఖర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన నాగరాజు విఆర్‌కు వెళ్లగా చందోలు ఎస్ఐగా పనిచేస్తున్న రాజశేఖర్‌ను సాధారణ బదిలీల్లో నియమించారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు పనిచేస్తామని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు సజావుగా జరిగే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. విఆర్‌కు బదిలీ అయిన నాగరాజును పోలీస్ సిబ్బంది ఘనంగా సత్కరించారు.

పారిశుధ్య నిర్వహణపై అవగాహన

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలో పారిశుధ్య నిర్వహణపై ఐటిసి బంగారు భవిష్యత్తు, సెర్ప్ న్జీఒ ఆధ్వర్యంలో స్థానిక మండల ఆఫీసు నందు అవగాహన నిర్వహించారు. సెర్ప్ సంస్థ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలపై అవగాహన కల్పించారు. పారిశుద్యం సక్రమంగా అములు చేయుట ద్వార గాలి, నీరు, భూమి కలుష్యం నివారణ చేయొచ్చని అన్నారు. దీనివల్ల ప్రజల ఆరోగ్యం, ఆయుస్సు పెరుగుతుందని తెలిపారు. ఎస్టిడబ్ల్యూపీసీలు నిర్వహణ, వ్యర్థాల సేకరణ క్లాప్ మిత్రాల జీతాలు వినియోగం, రుసుము మొదలగు విషయాల్లో పాశుద్ధ్య సంఘం, సర్పంచులకు పూర్తి అవగాహన కల్పించారు. వ్యర్థాలు సేకరించకపోవడం వల్ల డెంగ్యూ, టైఫాయిడ్, మొదలైన వ్యాధులు వస్తాయని, వ్యర్థాలు తగలపెట్టుట వల్ల కాలుష్యం పెరిగి మానవుల జీవనానికి ప్రమాదంగా ఉన్నాయని అన్నారు. వ్యర్థాలను సేకరణ కేంద్రాల్లో తడి వ్యర్థాలను ఎరువుగా, పొడి వ్యర్థాలను రీసైకిలింగ్ యూజ్ చెయ్యవలసిన అవసరం ఉందని తేలిపారు. దీనిలో గ్రామ సర్పంచులు, కార్యదర్శులు, క్లాప్ మిత్రులు చర్యలు

శిక్షణలో సెర్ప్ సంస్థ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు

తీసుకోవాలని చెప్పారు. ఎంపీడీఒ సత్యనారాయణ మట్లాడుతూ గ్రామాల్లో కార్యక్రమంపై అవగాహన పెంచుకొని ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. ఈఒ అండ్ పిఆర్డి హనుమంతరావు మట్లాడుతూ గ్రామంలో వ్యర్థాల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని చెప్పారు. వ్యాధులు బారిన పడకుండా ప్రజలను కాపాడాలని కోరారు. ప్రతి కేంద్రాల్లో వ్యర్థాల ద్వారా ఎరువులు తయారు చేయాలని, గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ట్రైనర్స్ బొల్లయ్య, ప్రదీప్, ఏసోబు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎంపీడీఒను కలిసిన సెక్రెటరీలు

ఎంపిడిఒకు అభినందనలు

ప్రజాశక్తి - కొల్లూరు

నూతన ఎంపీడీఒగా బాధ్యతలు చేపట్టిన బిఎం లక్ష్మీ కుమారిని ఈఒపీఆర్డి సిహెచ్ రవిబాబు, మండలంలోని పంచాయతీ గ్రేడ్ 5సెక్రెటరీలు, కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

ఎస్ఐగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి - చిన్నగంజాం

ఎస్ఐ శ్రీనివాసరావు

నూతన ఎస్ఐగా శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సాధారణ బదిలీపై మార్టూరు నుండి చిన్నగంజాంకు వచ్చారు. మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు కాపాడడానికి కృషి చేస్తానని చెప్పారు.

మహిళలను మహాశక్తిగా మార్చాలన్నదే సంకల్పం

ప్రజాశక్తి - కర్లపాలెం

మహిళలు శక్తివంతులుగా ఎదగడానికి టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు చేసిన కృషిని ప్రముఖంగా చెప్పుకోవాలని టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం టిడిపి అని అన్నారు. మండలంలోని ఎంవి రాజుపాలెం గ్రామంలో ఇంటింటికి టిడిపి, మీ మాట – నా బాట కార్యక్రమాన్ని జనసేన నాయకులతో కలిసి శుక్రవారం నిర్వహించారు. ప్రతి ఇంటింటికి వెళ్లి టిడిపి, జనసేన ఉమ్మడి మినీ మేనిఫెస్టోను మహిళలకు వివరించారు. అనంతరం తన గురించి వివరించే పుస్తకం, చీర, చేతి సంచి ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 నుండి 59ఏళ్లలోపు మహిళల ఖాతాలో నెలకు రూ.1500, తల్లికి వందనం పేరుతో రూ.15వేలు ఇస్తామని తెలిపారు. దీపం పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి సంక్షేమ పథకాలు

ఇంటింటికీ టిడిపిలో ఇన్‌ఛార్జి నరేంద్ర వర్మ

ఉన్నాయని అన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే పూర్ టూ రిచ్ పథకం ద్వారా పేదలను రిచ్‌గా చేసేందుకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి వేణుగోపాలరెడ్డి, పార్లమెంటు ఉపాధ్యక్షులు నక్కల వెంకటస్వామి, టిడిపి మండల కన్వీనర్ ఏపూరి భూపతిరావు, మాజీ ఎంపీటీసీలు షేక్ బాజీ, సుజాత, మాజీ సర్పంచ్ బొద్దుకూరి విజయ, నాయకులు వసంతరెడ్డి, పఠాన్, దాసు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న జనసేన జిల్లా అధ్యక్షుడు

రైతుకు జనసేన ఆర్థికసాయం

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలోని ఆళ్లవారిపాలెంకు చెందిన కూరేటి అశోక్ రామదాసుకు చెందిన వరికుప్ప దగ్ధమైంది. బాధిత రైతు కుటుంబానికి జనసేన నాయకులు శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామానికి చెందిన జనసేన నాయకులు గాజుల ఓంకార్ అందజేసిన నగదును జనసేన జిల్లా అధ్యక్షులు గాదే వెంకటేశ్వరరావు రైతుకు అందజేశారు. రైతులను ఆదుకునేందుకు తాము ఎప్పుడూ ముందుంటామని తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మత్తి భాస్కరరావు పాల్గొన్నారు.

ఎస్ఐ నాగార్జునకు సత్కారం

ప్రజాశక్తి - నిజాంపట్నం

ఇటీవల విడుదలైన ఎస్ఐ ఫలితాల్లో నిజాంపట్నం గ్రామానికి చెందిన మోపిదేవి శ్రీరాములు కుమారుడు మోపిదేవి నాగార్జున ఎస్ఐగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనను ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల హరనాథ్ ప్రత్యేకంగా సత్కరించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో నిష్పక్షపాతం విధులు నిర్వహించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా పల్లవ సంక్షేమ సంఘం కార్యవర్గం

ఎస్ఐ నాగార్జునను సత్కరిస్తున్న నాయకులు

సభ్యులు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మత్స్య సాగుకు తగిన ప్రోత్సాహకాలు

కలెక్టర్ రంజిత్‌బాషా

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

తక్కువ ఖర్చుతో అధిక లాభాలు వచ్చేలా మత్స్య సాగుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో జరిగింది. జిల్లాలో 19 యూనిట్ల స్థాపనకు కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ ఆమోదముద్ర వేశారు. మత్స్యకారులు ఆర్థికంగా అభివద్ధి చెందడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ చెప్పారు. బయో ఫ్లాక్ టెక్నాలజీ ద్వారా ఆక్వా సాగుకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. అధునాతన సాంకేతిక విధానంతో ఆక్వా సాగు అభివద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఒక్కొక్క యూనిట్ రూ.50 లక్షలతో స్థాపించేందుకు పారిశ్రామిక ఔత్సాహికులు ముందుకు వచ్చారన్నారు. 15 యూనిట్లను ప్రారంభించడానికి కలెక్టర్ ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మరో రెండు యూనిట్లు రూ.50 లక్షలకు పైగా విలువచేసేవని చెప్పారు. తద్వారా మత్స్య సంపద విస్తతంగా అభివద్ధి అయ్యే అవకాశం ఉందన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా మత్స్యకారులకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. తక్కువ ఖర్చు, పెట్టుబడులతో ఆదాయం మరింతగా పెరుగుతుందని వివరించారు. సమావేశంలో జిల్లా మత్స్య శాఖ అధికారి పి.సురేష్, ప్రకాశం జెడ్పి సీఈవో బి.జాలిరెడ్డి, డి ఆర్ డి ఏ పి.డి. సి.హెచ్.కష్ణ, ఎల్ డి ఎం శివకష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్త ఉద్యమం

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి - కార్మిక శాఖ అధికారులకు నోటీసులు అందజేత

అధికారులకు నోటీసులు అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

విద్యుత్ రంగంలోని కార్మికుల పెండింగ్ డిమాండ్ల ను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడుతున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి తెలిపారు. శుక్రవారం కార్మిక శాఖ అధికారులకు స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ల నోటీసు అందజేశారు. ఈసందర్భంగా జివి కొండారెడ్డి మాట్లాడుతూ విద్యుత్ రంగంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. ఇప్పటికైనా స్పందించకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. తెలంగాణ మాదిరి డైరెక్ట్ పేమెంట్ విధానాన్ని తేవాలని, వివిధ కేటగిరీ ల కార్మికుల మధ్య ఉన్న తేడాలను సరి చేయాలని కోరారు. .యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రీజియన్ అధ్యక్షుడు జివి రాగయ్య మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్‌కె ఖాసిం వలి, ఎం ప్రసాద్, ఎం.వెంకటేశ్వర్లు, వి. శ్రీనివాసరెడ్డి, వి.శ్రీహరి పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న జనార్ధన్

తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించండి

50వ డివిజన్‌లో జనం కోసం జనార్ధన్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రం బాగుపడాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, మరోసారి పార్టీ ఆశీర్వదించాలని టిడిపి రా ష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తెలిపారు. జనం కోసం జనార్ధన్, బాబు షఉరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం శు క్రవారం ఒంగోలు నగరంలోని లోని 50వ డివిజన్ వెంకటేశ్వర కాలనీలో నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన్ గారు ఇంటింటికి వెళ్లి మహిళలు, యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. డివిజన్ లో మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాఉడతూ చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని..రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సిఎం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమని, పార్టీ గెలుపుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమం లో మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, కమ్మ వెంకటేశ్వర్లు,పి వెంకటేశ్వరెడ్డి, బండారు మదన్, డివిజన్ అధ్యక్షులు చింతపల్లి రాంబాబు, తమిశెట్టి శ్రీను, షేక్ షబ్బీర్, నిడమానూరి హనుమంతురావు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధిలో యువత భాగస్వాములవ్వాలి

- చరిత్రలో మైలురాయిగా వెలిగొండ ప్రాజెక్ట్
- కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్
- ప్రకాశం పంతులుకి ఘన నివాళి
- ఘనంగా ప్రకాశం జిల్లా అవతరణ దినోత్సవ వేడుకలు

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ప్రకాశం జిల్లాలో సాధించాల్సిన లక్ష్యాలు ఎన్నో ఉన్నాయి. నేటి యువత లక్ష్యాలను నిర్దేశించు కొని లక్ష్య సాధనకు కషి చేయడంతో పాటు జిల్లా అభివద్ధిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. 55వ ప్రకాశం జిల్లా అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్ర మంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత కలెక్టరేట్ ఆవరణలో జెండాను కలెక్టర్ ఎగురవేశారు. అనంతరం టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి కలెక్టర్ దినేష్ కుమార్, జెసి ఆర్. గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ మహబూబ్ బాషా, జిల్లా రెవెన్యూ అధికారి ఆర్.శ్రీలత పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 2న ప్రకాశం జిల్లా అవతరణ దినోత్సవాన్ని ఘనం గా జరుపుకుంటున్నామన్నారు. 1970వ సంవత్సరంలో నెల్లూరు, గుంటూరు, కర్నూలు జిల్లాలలోని సామజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలను ఒకటిగా చేసి, ఆంధ్ర కేసరి టంగుటూరి పకాశం పంతులు స్వాతం త్ర్య సమరంలో పాల్గొని చేసిన త్యాగాలకు, సేవలకు గుర్తింపుగా ఆయన పేరుతో ప్రకా శం జిల్లాగా ఏర్పాటు చేశారన్నారు. ఆనా డు 56 మండలాలతో జిల్లా ఏర్పడగా, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనా సౌలభ్యం కోసం 2022 లో ప్రతి పార్లమెంట్ పరిధిలో ఒక జిల్లాను ఏర్పాటు చేస్తూ, 3 రెవెన్యూ డివిజన్లు, 38 మండ లాలతో 14,322 చదరపు కిలో మీటర్ల వైశా ల్యంతో రాష్ట్రంలో అతి పెద్ద జిల్లాగా ప్రకాశం జిల్లాను ఏర్పాటు చేసినట్లుతెలిపారు. జిల్లాలో 33 శాతం మేర అటవీ ప్రాంతం ఉందని, 80 నుండి 82 శాతం మేర ప్రజలు వ్యవసాయం, అనుబంధ రంగాలపై ఆధారపడి జీవిస్తున్నార న్నారు. జిల్లాలో 4.47 లక్షల ఎకరాల ఆయ కట్టుకు సాగనీరు అందించటానికి 15.25 లక్షల మంది ప్రజలకు తాగునీటిని సరఫరా చేయటాని 8,044 కోట్ల రూపాయలతో వెలుగొండ ప్రాజెక్ట్ ను చేపట్టారన్నారు. ఇప్పటి వరకు 5,974 కోట్ల రూపాయలను ఖర్చు చేయగా 2023 డిసెంబర్ నెలలో రెండవ టన్నెల్ నిర్మాణం పూర్తి చేసుకోవడం సంతోష దాయకమన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంతో జిల్లాలోని 4 నియోజక వర్గాల పరిధిలో సాగు నీరు, తాగు నీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణం ఒక మైలు రాయిగా చరిత్రలో నిలిచిపోతుందని కలెక్టర్ తెలిపారు.

పలువురికి ఘన సత్కారం

ప్రకాశం జిల్లా అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రకాశం పంతులు ముని మనమడు టంగుటూరి సంతోష్ కుమార్, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ మాజీ ఛైర్మన్ డాక్టర్ చుంచు చలమయ్య, ఇండియన్ ఆర్మీలో హవల్దార్ గా పనిచేస్తూ వీరమరణం పొందిన గని గాలయ్య సతీమణి గని వరలక్ష్మి, నాటక రంగ ప్రముఖులు పాటిబండ్ల ఆనందరావు, ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులును కలెక్టర్ దినేష్ కుమార్ ఘనంగా సన్మానించారు. జిల్లా అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన, వకత్వ, క్విజ్, చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన విద్యార్ధులకు కలెక్టర్ మెమోంటోలను బహుకరించారు. కార్యక్రమంలో జెసి ఆర్. గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్‌మీనా, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ మహబూబ్ బాషా, జిల్లా రెవెన్యూ అధికారి ఆర్.శ్రీలత, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్ధులు, ప్రజలు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు నిధులు కేటాయించాలి

అగ్రి గోల్డ్ బాధితుల పోరాట సంఘం డిమాండ్

మాట్లాడుతున్న మోజెస్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

అగ్రి గోల్డ్ బాధితులకు నిధులు కేటాయించాలని అగ్రి గోల్డ్ బాధితుల పోరాట సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.మోజెస్ డిమాండ్ చేశారు. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో అగ్రి గోల్డ్ బాధితుల పోరాట సంఘం సమావేశం అద్దంకి కోటేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి వి. మోజెస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి అగ్రి గోల్డ్ బాధితులకి ఇచ్చిన మాటప్రకారం పూర్తిగా న్యాయం చేయకుండా మాట తప్పారని ఆరోపంచారు. రూ.20 వేల లోపు వారికి కూడా పూర్తిగా డబ్బులు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. తాము అధికారం లోకీ వచ్చిన 6 నెలల్లో అగ్రి గోల్డ్ బాధితులందరికి పూర్తిగా డబ్బులు చెల్లిస్తానని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి 5 సంవత్సరాలు పూర్తి అయినా పట్టించుకోకపోవటం అన్యాయమన్నారు.ఈ నెలలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో నైనా నిధులు కేటాయించి అగ్రిగోల్డ్ బాధితులకిచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో కె. విశాలాక్షి, టి..వెంకటేశ్వర్లు, కె. ప్రసాద్, కె. జాన్ బాబు, సిహెచ్ గోవిందు, డి. సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పచ్చాకు ముఠా కూలీల రక్షణకు చట్టం చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పచ్చాకు ముఠా కూలీలు ప్రతి సంవత్సరం ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని, వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం రక్షణ చట్టం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. మద్దిపాడు మండలం రాచవారిపాలెంకు చెందిన సుదర్శి శోభారాణి (40) గురువారం తమ ముఠా కూలిలతో కలిసి పచ్చాకు కొట్టి ట్రాక్టర్ లో వేసుకొని వస్తున్న సందర్భంలో ఆ ట్రాక్టర్ ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయింది. ఆమెతో పాటు మరొక ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మతి చెందిన శోభారాణికి ఒంగోలు రిమ్స్ లో శుక్రవారం పోస్ట్ మార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, మద్దిపాడు మండల కార్యదర్శి ఉబ్బా వెంకటేశ్వర్లు రిమ్స్ హాస్పటల్ వద్దకు వెళ్లి ప్రమాద వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మృతి చెందిన శోభారాణి కుటుంబానికి సానుభూతి తెలిపారు,. నాయకులు మాట్లాడుతూ పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు లేకుండా కూలిలు శ్రమ చేస్తున్నారని, వీరి శ్రమ నుండి ఉత్పత్తి అవుతున్న పొగాకుతో 10 వేల కోట్ల రూపాయలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఎక్సైజ్ పన్ను రూపంలో ఆదాయం వస్తుందన్నారు. ప్రతి ఏడాది ఆదాయం పొందడం తప్ప ఈ కూలిల రక్షణ కోసం ప్రభుత్వాలు ఎటువంటి చట్టం చేయట్లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పేదల కోసం అటువంటి చట్టాన్ని చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, మద్దిపాడు మండల కార్యదర్శి ఉబ్బా వెంకటేశ్వర్లు, కూలిలు పాల్గొన్నారు.